


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com


కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 7 డిసెంబర్ 2025 12 పేజీలు

# పైసల చుట్టే పాలిటిక్స్

- ఖర్చుకు వెనకాడని అభ్యర్థులు
- లక్షల్లో ఖర్చు చేసేందుకు సిద్ధం
- జోరుగా మద్యం పంపిణీ





సూర్య కోనరావుపేట

గ్రామాల్లో డబ్బుల చుట్టే రాజకీయాలుతిరుగుతున్నాయి. అలాంటి వారికే ఎన్నికల్లో సీట్లు దక్కుతున్నాయి. డబ్బులకు వెనకాడని వారినే ఆయా పార్టీలు ఎన్నికల బరిదించుతున్నారు. రాజకీయాల పైకనీస అవగాహన లేని వారు కూడా ఎన్నికల్లో పోటీ చేసేందుకు పరుగులు పెడుతున్నారు. డబ్బుంది ఇక తిరేగేముంది అనే ధీమాతో ఎన్నికలకు సై అంటున్నారు. ఎన్నికల్లో రాను రాను డబ్బు ప్రభావం అధికమైంది. ధనబలం లేని వారు ఎన్నికల్లో పోటీ చేసేందుకు మాత్రం ఇష్ట పడటం లేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు సామాన్యులకు చోటు లభించటం లేదని పలువురు వాపోతున్నారు.ఓటర్లు కూడా మంచి నాయకున్ని ఎన్నుకోవాలనే ఆలోచన చేయటంలేదు.

2లో

### హెూంగార్డ్ వ్యవస్థ దేశవ్యాప్తంగా

## శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తోంది

- కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం
- ఘనంగా 63వ హెూంగార్డ్ వ్యవస్థాపక దినోత్సవం



సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ పోలీస్ కమీషనరేటు కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో శనివారం 63వ హెూంగార్డ్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం హెూంగార్డుల అమూల్య సేవలను ప్రశంసిస్తూ ప్రత్యేక సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా సీపీ మాటాడుతూ, హెూంగార్డ్ వ్యవస్థ దేశవ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తోందని ఉద్ఘాటించారు. మన దేశంలో ఈ వ్యవస్థను 1946లో (మిగతా 2లో)



## నూతన కోర్టులతో కక్షిదారులకు సౌలభ్యం



- హైకోర్టు న్యాయమూర్తి లక్ష్మీనారాయణ అలిశెట్టి
- సుల్తానాబాద్‌లో నూతన అదనపు కోర్టు ప్రారంభం

సూర్య సుల్తానాబాద్

(వివరాలు 2లో)



## అభివృద్ధి కోసం అన్ని పార్టీల సహకారం అవసరం

- రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్
- గ్లోబల్ సమ్మిట్‌కు బండి సంజయ్‌కు ఆహ్వానం

సూర్య కరీంనగర్ ప్రతినిధి

(వివరాలు 2లో)



# పైసల చుట్టే పాలిటిక్స్

**సూర్య కోనరావుపేట**



ఎన్నికల బరిలో ఎవరుంటారనేది తేలక ముందే గ్రామాల్లో డబ్బు పైనే చర్చ జరుగుతుంది. ఎవరెవరు ఎంతెంత ఖర్చు చేయగలరు. అతని వద్ద ఎంత డబ్బు వుంది. అది లేక పోతే ఎన్నికల్లో ఏలా గెలుస్తాడనే వాదనలు విని పిస్తున్నాయి. ప్రజల కోసం పనిచేసే నాయకులను ఎన్నుకోవాలనే ఆలోచన జనాల్లో మచ్చుకైనా కనిపించటం లేదు. డబ్బు ఎవరధికంగా ఇస్తే వారికే ఓటేసేందుకు సిద్ద మౌతున్నారు. పోటీలో నిలిచే అభ్యర్థులు కూడా డబ్బు పంపిణీ కి వెనకాడటంలేదు. పదవుల కోసం విచ్చల విడిగా డబ్బులు ఖర్చు చేయటం అలవాటుగా మారింది. డబ్బు వున్నా లేకపోయినా ఎన్నికల్లో పోటీలో నిలిచేందుకు వెనకాడంలేదు. యిందు కోసం కొంత మంది అయిన కాడికి అప్పులు చేస్తున్నారు. అవి కూడా పుట్టక పోతే వారికున్న ఆస్తులు కూడా అమ్ము కోవటం కనిపిస్తుంది. ఇప్పటికే కొంత మంది అభ్యర్థులు పట్టణాల్లో వున్న ప్లాట్లను అమ్ముకున్నట్టు తెలుపుతున్నారు. అవసరాన్ని బట్టి ఒక్కొ ఓటుకు వేలకు వేలు ఇచ్చిన సందర్భాలు కూడా వున్నాయి. దీంతో అభ్యర్థులకు లక్షలకు లక్షలు ఖర్చు చేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఆయా గ్రామాన్ని బట్టి అభ్యర్థికి డబ్బు ఖర్చయ్యే అవకాశముంది. ఈ ఎన్నికల్లో ఓటుకు రేటు సాదా సీదాగానే వెయ్యి రూపాయల ఉంటుందని చెప్పుకుంటున్నారు. ఎస్సీ పోటీలు చేసిన చోట ఒక విధంగా బీసీలు నిలబడిన చోట మరో విధంగా రేటు పలుకుతుంది. ఇక ఓసీ రిజర్వేషన్ అయిన గ్రామాల్లో అధనంగా ఖర్చుచేస్తున్నారు. ఓటుకు ఐదువందల నుంచి వెయ్యి వరకు అందించాలనే ఆ లోచనలో అభ్యర్థులు ఉన్నారు. పోటాపోటీని బట్టి కొన్ని గ్రామాల్లో అభ్యర్థులు ఇంకా అదనంగాఖర్చు చేసేందుకు సిద్ధపడుతున్నారు. 5 వందల మంది ఓటర్లు వున్న చోట సుమారుగా 10 లక్షల కు పైగానే ఖర్చు అవుతుంది. మేజర్ గ్రామ పంచాయితీల్లో ఇరువురు అభ్యర్థులకు సుమారు గా 60 నుంచి 80 లక్షల వరకుడబ్బు ఖర్చు చేసేందుకు రెడీ అవుతున్న ట్లు తెల్సింది. ఇంకా ఓటర్లకు భారీగా మద్యం పంపిణీ చేసేందుకు అభ్యర్థులు పోటీపడే అవకాశముంది.

## అల్పాహార వితరణ

**సూర్య కరీంనగర్**



లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320+ ఆధ్వర్యంలో సందర్భము బొక్కల మనీషా-బొక్కల సాయి కిరణ్ పటేల్ ( USA) పెళ్లి రోజు సందర్భంగా బొమ్మకల్ సెంటర్ లైటింగ్ ఇటుక బట్టీల వద్ద బాల బాలికలకు, వలస కూలీలకు పండ్లు బ్రెడ్, వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమం హౌసింగ్ బోర్డ్ కాలనీ నందు అల్పాహార వితరణ కార్యక్రమం, ప్రభుత్వ వయోవృద్ధుల దివాంగుల వసతిగృహం కారణగడ్డ కరీంనగర్ పండ్లు బ్రెడ్ వితరణ చేయడము జరిగినది కార్యక్ర మంలోలయన్స్ చింతల లావణ్య - కిషన్ పటేల్ బోక్కల రేణుక-జయరాం పటేల్, బోక్కాల హనుమక్క పాల్గొన్నారు

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుగా న్యాలపట్ల రాజు ఎన్నిక

**సూర్య కరీంనగర్**



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా నగరానికి చెందిన న్యాలపట్ల రాజు ఎన్నికైనట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని కట్టారాంపూర్‌కు చెందిన రాజు గత 30 సంవత్సరాలకుపైగా సిపిఐలో పనిచేస్తున్నారని, పార్టీ లో,ప్రజా సంఘాలలో వివిధ హొదాల్లో పనిచేశారని,ప్రస్తుతం సిపిఐ నగర సహాయ కార్యదర్శిగా కొనసాగుతున్నారని,పార్టీ నిర్మాణ దృష్ట్యా, జిల్లా వ్యాప్తంగా పార్టీ బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించడం కోసం రాజును జిల్లా కార్యవర్గంలోకి తీసుకున్నామని శ్రీనివాస్ తెలిపారు. పార్టీ బలోపేతం కోసం కృషి చేయడానికి,జిల్లా కార్యవర్గంలో చోటు కల్పించి నందుకు జిల్లా పార్టీ నాయకత్వానికి న్యాలపట్ల రాజు కృతజ్ఞతలు తెలిపారు.

## సాయి ఈశ్వర చారి మృతిపై బీసీ సంఘాల నల్ల బ్యాడ్జీల నిరసన

**సూర్య కరీంనగర్**



42% బీసీ రిజర్వేషన్ల కోసం ఆత్మహుతి చేసిన సాయి ఈశ్వర చారి మృతికి నిరసనగా, దొగ్గలి శ్రీధర్, నర్సింగోజు శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో బీసీ సంఘ నాయకులు తెలంగాణ స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నల్ల బ్యాడ్జీలు ధరించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలతో చెలగాటం ఆడుతున్నాయన్నారు. బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలు రాజీనామా చేసి సంఘాలకు మద్దతు ఇవ్వాలని, లేకపోతే వారి ఇళ్ల వద్ద దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సంఘాల నాయకులు స్వచ్ఛందంగా సాయి ఈశ్వర చారికి నివాళులు అర్పించాలని పిలుపునిచ్చారు. చారి కుటుంబానికి ప్రభుత్వం50 లక్షలు పరిహారం, ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేశి పెద్ది శ్రీధర్ రాజు, నాగుల కనకయ్య గౌడ్, ఆది మల్లేశం, బొల్లం లింగమూర్తి, రాకేష్ చారి, దేవరకొండ సంతోషి లక్ష్మి, మంతెన కిరణ్, బోయిని ప్రశాంత్, తిరుపతి, గాజే ప్రద్యోత్, రవీంద్ర చారి తదితర బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం

**సూర్య జమ్మికుంట**




భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న బాబాసాహెబ్ డా. బీ ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా, జమ్మికుంట అంబేద్కర్ చౌక్ లో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు న్యాయవాది మోలుగూరి సదయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం కు పూలమాల లు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జమ్మికుంట మున్సిపాలిటీ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్, మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో ప్రతి సిటిజన్ కి మతాలకు, వర్ణాలకు అతీతంగా అందరికీ సమానంగాహక్కుల కలిపించడం జరిగిందని ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు కొనియాడారు. మోలుగూరి సదయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని అందరికీ సమానంగా హక్కు కల్పించడంతో ప్రతి ఒక్కరికి లింగ భేదం లేకుండా ఓటు హక్కు అనే ఆయుధాన్ని కల్పించడం జరిగింది, అంబేద్కర్ బోధించు... సమీకరించి.... పోరాడు..... అనే సూక్తి ద్వారా ప్రజలను చైతన్య చేయడం జరిగింది అన్నారు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎరం సతీష్ రెడ్డి, జమ్మికుంట మాజీ జెడ్పిటిసి అరుకల వీరేష లింగం, కాంగ్రెస్ డీసీసీ ప్రధాన కార్యదర్శి గూడెపు సారంగపాణి, అంబేద్కర్ సంఘ నాయకులు పాత సత్యం, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సూర్య, యూత్ కాంగ్రెస్ మండల్ అధ్యక్షులు బూడిగే శ్రీకాంత్, నాయకులు ప్రభుదాస్, చెంద్రగిరి శ్రీనివాస్, తిరుపతి శ్రీనివాస్, గుల్లి జెపాన్, చందపాషా, నరిగే సుమన్, పాతకాల ప్రవీణ్, అశోక్, దొడ్డె నవీన్,ఉడుగుల మల్లయ్య, ఏభూషి రాజయ్య వివిధ పార్టీల నాయకులు. పాల్గొన్నారు

## కరీంనగర్ టౌన్-1 సెక్షన్‌కు కంపెనీ స్థాయిలో రెండో ర్యాంక్

**- ఎస్ఈ రమేష్ బాబు చేతుల మీదుగా సన్మానం**

**సూర్య కరీంనగర్ టౌన్**



CMD ప్రకటించిన ర్యాంకింగ్‌లో కంపెనీ స్థాయిలో కరీంనగర్ టౌన్-1 సెక్షన్ రెండవ స్థానం సాధించగా, ఈ విజయాన్ని పురస్కరించుకుని SE మేక రమేష్ బాబు టౌన్-1 ఏఈ శ్రీనివాస్ తో పాటు వారి సిబ్బందిని ఘనంగా సన్మానించి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో డిఈ (ట్రాన్స్) ఉపేందర్, డిఈ (టౌన్) జంపాల రాజం, SAOరాజేంద్ర ప్రసాద్, ఏడిఈ టౌన్-1 శ్రీనివాస్ గౌడ్, AAO టౌన్-1 అనిల్, సబ్ ఇంజనీర్ సంతోష్, టౌన్-1 విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## బంటుపేట యువసేన ఆధ్వర్యంలో అంబేడ్కర్ వర్ధంతి వేడుకలు..

**సూర్య మెట్‌పల్లి**



బంటుపేట యువసేన ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ 69వ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బంటుపేట కాలనిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి పట్టణ మాలల ఐక్యత సంఘం ప్రధాన కార్యదర్శి బిట్లుగు కార్తీక్,బంటుపేట నాయకులు కారం, నరేష్, గుమ్మడి విక్రమ్, కారం రాజేందర్,కంబ అశోక్,సొగల మల్లేష్ పాల్గొన్నారు.

## హోంగార్డ్ వ్యవస్థ దేశవ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తోంది

(మొదటి పేజి తరువాయి)

బాంబేలో ఏర్పాటు చేశారని గుర్తుచేశారు."అత్యవసర పరిస్థితులలో తక్షణ స్పందన, సమర్థవంతమైన బందోబస్తు విధులు, మరియు ప్రజా రక్షణ చర్యల్లో హోంగార్డుల సేవలు అమూల్యం" అని సీపీ కొనియాడారు. విధుల్లో అంకితభావం, ప్రతిభ కనబరిచిన హోంగార్డులను సీపీ ప్రత్యేకంగా అభినందించారు. వారికి జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేసి సత్కరించారు. ఈ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వాలీబాల్, ఇతర క్రీడా పోటీల్లో విజయం సాధించిన సిబ్బందికి ట్రోఫీలు, బహుమతులు ప్రదానం చేశారు. క్రీడా కార్యక్రమాలు సిబ్బందిలో శారీరక సామర్థ్యం, మానసిక ఉల్లాసం పెంపొందించడంలో తోడ్పడతాయని సీపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు వెంకటరమణ, భీం రావు, ఏసీపీలు విజయకుమార్, వెంకటస్వామి, యాదగిరిస్వామి, హోంగార్డు ఆర్.ఐ. శ్రీధర్ రెడ్డితో పాటు ఇతర ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐ.లు పాల్గొన్నారు.

## నూతన కోర్టులతో కక్షిదారులకు సౌలభ్యం

**- హైకోర్టు న్యాయమూర్తి లక్ష్మీనారాయణ అలిశెట్టి**

**- సుల్తానాబాద్ లో నూతన అదనపు కోర్టు ప్రారంభం**

**సూర్య సుల్తానాబాద్**



కక్షిదారుల సౌలభ్యం కోసమే నూతన కోర్టులను ఏర్పాటు చేస్తున్నట్లు తద్వారా సత్వర న్యాయం అందుతుందని హైకోర్టు న్యాయమూర్తి, పెద్దపల్లి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి లక్ష్మినారాయణ అలిశెట్టి అన్నారు. సుల్తానాబాద్ కోర్టు ఆవరణలో నూతనంగా మంజూరైన అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టును శనివారం హైకోర్టు న్యాయమూర్తులు లక్ష్మీనారాయణ అలిశెట్టి, పుల్ల కార్తీక్, జే. శ్రీనివాస రావు లు ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం హైకోర్టు న్యాయమూర్తులు మాట్లాడుతూ కోర్టుల్లో దీర్ఘకాలంగా ఉన్న పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు నూతన కోర్టులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆయా నూతన కోర్టులకు జడ్జిలను నియామకం చేస్తున్నట్లు తెలిపారు. కక్షిదారులకు న్యాయ వ్యవస్థ పై నమ్మకం కల్పించేలా న్యాయవాదులు వృత్తిలో నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. సుల్తానాబాద్ కోర్టు ఆవరణలో విశాలమైన స్థలం ఉందని సబ్ కోర్టు, జిల్లా కోర్టును సుల్తానాబాద్ లో ఏర్పాటు చేయాలని కోరుతూ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి హైకోర్టు న్యాయమూర్తులకు వినతి పత్రం అందజేశారు. అనంతరం న్యాయమూర్తులను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా జడ్జి సునీత కుంచాల, అదనపు జిల్లా జడ్జి టీ.శ్రీనివాస రావు, జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్, జిల్లా లోని పలు కోర్టుల న్యాయమూర్తులు, రామగుండం సీపీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, ఏపీపీ శ్యాం ప్రసాద్ రరావు, ఎజిపి దూడం ఆంజనేయులు, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ నేరెళ్ల శంకరయ్య, న్యాయవాదులు దివాకర్ రావు , మాధూరి ఆంజనేయులు, బాలకిషన్ ప్రసాద్, శ్రీనివాసరావు, పడాల శ్రీరాములు, అకారపు సరోత్తం రెడ్డి, వొడ్నాల రవీందర్, ఆవునూరి సత్యనారాయణ, ఆవుల శివకృష్ణ, సామల రాజేంద్ర ప్రసాద్, గుడ్ల వెంకటేష్ లతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## అభివృద్ధి కోసం అన్ని పార్టీల సహకారం అవసరం

**- రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్**

**- గ్లోబల్ సమ్మిట్‌కు బండి సంజయ్‌కు ఆహ్వానం**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఆహ్వాన పత్రికను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు శనివారం కరీంనగర్ లో రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు కలిసి పనిచేయాలని అన్నారు. 2040 విజన్‌తో తెలంగాణను దేశంలో అగ్రగామిగా నిలుపుతామని, పెట్టుబడులు-పారిశ్రామిక వృద్ధికి సమ్మిట్ దోహదం చేస్తుందని పేర్కొన్నారు. గత పదేండ్లలో రాష్ట్రం ఆర్థికంగా వెనుకబడిందని, కేంద్రం సమానంగా నిధులు కేటాయించి తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. సాయి ఈశ్వర్ మృతి దురదృష్టకరమని, కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. కులగణనకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని, 50% రిజర్వేషన్ పరిమితిపై సుప్రీంకోర్టులో సవాల్ చేయనున్నట్లు వెల్లడించారు. బలహీన వర్గాల సోషల్ జస్టిస్ కోసం కాంగ్రెస్ ఎల్లప్పుడూ ఛాంపియన్ అని, యువత ఎవరూ బలిపశువులు కావొద్దని పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ ఎన్నికలు రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని స్పష్టం చేస్తూ, బీసీ రిజర్వేషన్ల కోసం అందరం కలసి చలో ఢిల్లీ ద్వారా కేంద్రంపై ఒత్తిడి తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆది శ్రీనివాస్, మేడిపల్లి సత్యం, డా. కవ్వంపల్లి సత్యనారాయణ, వైద్యుల అంజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

ఆదివారం 7 డిసెంబర్ 2025 

# ఓటింగ్ ప్రక్రియలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర ప్రధానం

## - ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్

**సూర్య రాజన్న సిరిసిల్ల**



గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఓటింగ్ జరగడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర ప్రధానమని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం మైక్రో అబ్జర్వర్ల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి కుమార్‌తో కలిసి హాజరై మాట్లాడారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్‌కు ముందు, పోలింగ్ ముగిసిన తర్వాత నిశితంగా పరిశీలించి, ఎన్నికలు జరిగిన తీరును పర్యవేక్షించి, అట్టి నివేదికను ఎన్నికల సాధారణ పరిశీలకులకు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.మైక్రో అబ్జర్వర్లకు కేటాయించిన పోలింగ్ కేంద్రంలోని పోలింగ్ సరళినీ, ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని, వారి విధులను పటిష్టంగా నిర్వహిస్తునే పోలింగ్ టీంలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగుతోందా లేదా, ఎక్కడైనా ఏమైనా సమస్యలు ఉన్నాయా, ఎన్నికల నియమావళి అమలు, తదితర విషయాలను సూక్ష్మంగా పరిశీలించాలని ఆదేశించారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే సాధారణ పరిశీలకుల దృష్టికి వెంటనే తీసుకు రావాలన్నారు. సమావేశంలో డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, డీపీఓ షరీఫుద్దిన్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, ఎల్డీఎం మల్లికార్జున రావు, మైక్రో అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అడవి పదిర సర్పంచ్ అభ్యర్థిగా బైరీ రేవతి

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం అడవి పదిర సర్పంచ్ అభ్యర్థిగా బైరీ రేవతి భాస్కర్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థిగా బైరీ రేవతి భాస్కర్ మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. ఒక్కసారి తనకు అవకాశం ఇచ్చి అభివృద్ధిలో భాగం కావాలని ఓటర్లను ఆమె అభ్యర్థించారు.

## ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**- సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి**

**- ఇల్లంతకుంట, కందికట్కూరులో పోలీసుల ఫ్లాగ్ మార్చ్**

**సూర్య, ఇల్లంతకుంట**



స్థానిక ఎన్నికల్లో ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్ర చారి అన్నారు.జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశాల మేరకు శనివారం ఇల్లంతకుంట, కందికట్కూరు గ్రామంలో ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికల సందర్భంగా జరగనున్న పోలింగ్ నకు ప్రజలంతా హాజరై తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు అన్ని పోలింగ్ కేంద్రాలలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు డిఎస్పీ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని విధాల చర్యలు చేపడుతున్నామన్నారు.ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం,నగదు,ఇతర వస్తువుల ద్వారా ఎవరైనా ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఎన్నికల నియమావళి ప్రకారం వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల రూరల్ సి.ఐ మొగిలి, ఎస్.ఐలు అశోక్, ఉపేంద్ర చారి, పోలీస్ సిబ్బంది, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## తడగొండలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

**సూర్య బోయినపల్లి**

మండలంలోని తడగొండలో అంబేద్కర్ యువజన కమిటీ ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు పార్టీల నాయకులు నివాళులు అర్పించారు.డా.బి.ఆర్. అంబేద్కర్ గొప్పతనం అతని బహుముఖ ప్రతిభలో ఉంది.ఆయన భారత రాజ్యాంగ నిర్మాత, న్యాయవాది, ఆర్థికవేత్త, రాజకీయ నాయకుడు, సంఘ సంస్కర్త, మరియు దళిత, మహిళా, కార్మిక హక్కుల కోసం పోరాడిన వ్యక్తి. కుల వివక్ష నిర్మూలనకు, సామాజిక సమానత్వానికి, అణగారిన వర్గాల సాధికారతకు తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు.

## పభుత్వ పాఠశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సిరిసిల్ల పట్టణం నెహ్రూ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా నెహ్రూ పార్క్,పోలీస్ స్టేషన్,రైతు బజాంస్లను సందర్శించారు.స్థానిక నెహ్రూ పార్కులో విద్యార్థులు రకరకాల ఆట వస్తువులతో ఆడుతూ, ఆనందంగా గడిపారు.పార్కులోని వివిధ రకాల మొక్కలను, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆనందించారు. అనంతరం పోలీస్ స్టేషను సందర్శించి పోలీస్ స్టేషన్లో రిసెప్షన్ కౌంటర్, రికార్డుగది, లాకప్ గదులను గురించి పోలీసు అధికారులను విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు.అనంతరం రైతు బజార్ సందర్శించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వాసాల హరిప్రసాద్, ఉపాధ్యాయులు నందిని, లావణ్య, రజిత, వేద ప్రకాష్ జోషి, ప్రవళిక, చందన, కరుణ పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు

**సూర్య, వేములవాడ**

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి ఫేజ్ ఎన్నికలు నిర్వహించనున్న పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవికుమార్ శనివారం పరిశీలించారు. వేములవాడ అర్బన్ పరిధిలోని చీర్లవంచ, మారుపాక, చింతలతాన, కోనరావుపేట మండలంలోని కొలనూరు, మర్తనపేట లోని పోలింగ్ కేంద్రాలను జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు రవికుమార్ సందర్శించారు. అధికారులకు పలు సూచనలు చేశారు.పరిశీలనలో ఆయా మండలాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**- ఇన్చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి. పుష్పలత**

**సూర్య రాజన్న సిరిసిల్ల**




రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రజలందరూ ఈ నెల 21న జరిగే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకొని, కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించుకోవాలని ఇన్చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు బి.పుష్పలత అన్నారు.శనివారం జిల్లా కోర్టు సముదాయంలో జిల్లాకు చెందిన న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ మరియు పోలీసు అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా జడ్జి పోలీసు అధికారులకు పలు సల హాలు, సూచనలు చేశారు. ఈ సమావేశంలో అదనపు జిల్లా ఎస్పీ డి.చంద్రయ్య, సీనియర్ సివిల్ జడ్జి, సిరిసిల్ల ఇన్చార్జి కార్యదర్శి పి.లక్ష్మణాచారి, సీనియర్ సివిల్ జడ్జి, వేములవాడ అజయ్ కుమార్ జాదవ్, డీఎస్పీ నాగేంద్రచారి, మేజిస్ట్రేటు్లు ప్రవీణ్,సృజన,జ్యోతిర్మయి, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి

**- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**- రుద్రంగిలో పోలింగ్ కేంద్రంతో పాటు జిల్లా సరిహద్దు చెక్ పోస్టు పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్**

**సూర్య రుద్రంగి**



గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రుద్రంగిలో పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అన్నారు. రుద్రంగిలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలోని పోలింగ్ కేంద్రంతో పాటు జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ ను శనివారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసి భూ భారతి, సాదా బైనామా దరఖాస్తులపై ఆరా తీశారు. అనంతరం పీఎసీఎస్, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధన్యాం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని, తూకం వేసిన దాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీఓ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత సమాచారం సామాజిక మాధ్యమాల ద్వారా ఇతరులతో పంచుకోవద్దు

**సూర్య బోయినపల్లి**



తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో చేపట్టిన ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ అవగాహన కార్యక్రమం భాగంగా ఈ రోజు బోయినపల్లి మండల పరిధిలోని రూసో కళశాలలో విద్యార్థులకు సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ జునైద్ మాట్లాడుతూ సైబర్ నేరాల నుంచి రక్షించుకోవాలంటే అవగాహన తప్పని సరి అని డిజిటల్ జాగ్రత్తలు పెరగాలని సూచించారు.ప్రతి ఒక్కరూ సైబర్ భద్రతను వ్యక్తిగత బాధ్యతగా తీసుకోవాలని అనుమానాస్పద లింకులు, ఓటీపిలు, బ్యాంక్ వివరాలు పంచుకోవద్దు అని సూచించారు.ముఖ్యంగా సామాజిక మాధ్యమాల ద్వారా వ్యక్తిగత సమాచారం, ఫోటోలను ఇతరులతో పంచుకోకూడదు అని సూచించారు. ప్రస్తుత కాలంలో వాట్సఅప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియాను వాడేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సైబర్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు ఎక్కువ జాగ్రత్తగా ఉండాలి అని ఏదైనా మోసం జరిగిన వెంటనే 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలి” అని సూచించారు.ఈ యెక్క కార్యక్రమంలో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు తమ ఇంట్లో వాళ్ళకు అవగాహన కల్పించాల్సి ఉంటుందని ఉపాధ్యాయులు కూడా సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాలని అన్నారు.



నేటి దినపత్రిక **సూర్య**
www.suryaa.com

**జగిత్యాల**

ఆదివారం 7 డిసెంబర్ 2025 4


# ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**- ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్**

**- రాయపట్నం చెక్‌పోస్ట్, పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎస్పి**

**- సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా వాహన తనిఖీలు**

**సూర్య ధర్మపురి**

ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు. శనివారం ధర్మపురి పోలీస్ స్టేషన్ సర్కిల్ పరిధిలోని జిల్లా బార్డర్ వద్ద ఏర్పాటు చేసిన రాయపట్నం చెక్‌పోస్ట్‌ను, వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కిషన్ రావ్ పేట గ్రామంలో గల పోలింగ్ కేంద్రాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామనీ, అక్రమ నగదు, మద్యం, ఉచిత పంపిణీలు, ఇతర ప్రలోభాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతున్నదని తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన అనుచిత చర్యలకు పాల్పడితే ఎవరికైనా కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.



సరైన ఆధారాలు లేకుండా భారీ మొత్తంలో నగదు తీసుకెళ్తే సీజ్ చేస్తామన్నారు. అత్యవసర అవసరాలకు తీసుకెళ్తే తగిన బిల్లులు, పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. చెక్‌పోస్ట్ సిబ్బంది ప్రతి వాహనాన్ని పకడ్బందీగా తనిఖీ చేసి అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. అనతరం ఎస్పీ వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కిషన్ రావ్ పేట గ్రామంలో గల పోలింగ్ కేంద్రాన్ని స్వయంగా పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు, ప్రహరీ గోడ, విద్యుత్ సదుపాయాలు, తాగునీరు వంటి మౌలిక అవసరాలు ముందుగానే సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. ప్రజలు శాంతియుతంగా ఎన్నికల నిర్వహణకు పోలీసులకు సహకరించాలని కోరారు. వీరి వెంట ధర్మపురి సిఐ రామ్ నరసింహ రెడ్డి, ఎస్ఐలు మహేష్, ఉదయ్ కుమార్, చెక్‌పోస్ట్ సిబ్బంది ఉన్నారు.

# ప్రజాస్వామ్యానికి పునాది వేసిన మహా నాయకుడు అంబేద్కర్

**- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

**సూర్య మెట్‌పల్లి**

భారతదేశ ప్రజాస్వామ్యానికి పునాది వేసిన మహా నాయకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన ఒక కులానికి మతానికి వర్గానికి చెందిన నాయకుడు కాదని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ పార్కులో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అన్నగారిన వర్గాలకు, పేదలకు,



బలహీన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించేందుకు కృషి చేసిన మహనీయుడు అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆలోచన విధానాలు అమలు చేసేందుకు కృషి చేయాలని అన్నారు. ఆయన వెంట దళిత, యువజన సంఘాల, బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



**- బీజేపీ ఆధ్వర్యంలో...**

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ పార్క్‌లో అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్‌ల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు ఉన్నారు.

**- కాంగ్రెస్ ఆధ్వర్యంలో...**

పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లింగం ఆధ్వర్యంలో పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు జరిపారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్ర పటానికి, అంబేద్కర్ పార్క్ లో అంబేద్కర్ విగ్రహానికి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఏకగ్రీవాలతో గ్రామపంచాయతీల అభివృద్ధి

**- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్**

**- ఏకగ్రీవ సర్పంచ్‌కు ఎమ్మెల్యే అభినందనలు**

**సూర్య జగిత్యాల**



జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట గ్రామ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన గోడిసెల గంగాధర్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గంగాధర్‌ను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి అభినందించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ స్నేహ భావం,సోదర భావనతో ఏకగ్రీవ గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి కోసం సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవాలు అవుతున్నాయన్నారు. గొడవలు కొట్లాటలతో పల్లెల్లో స్నేహ పూర్వక, అభివృద్ధి వాతావరణం ఉండదనారు.ప్రభుత్వం తో కలిసి పనిచేసే ప్రజా సేవకులకు నేడు ఏకగ్రీవాలు కావడం ఆనందదాయకం అని జగిత్యాల నియోజకవర్గంలో గతంలో 8 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయనీ తెలిపారు. గ్రామాల అభివృద్ధి కి నిధులు మంజూరు చేసి అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నారాయణ,నాగరాజు,వెంకటేశ్వర ఆలయ ఛైర్మెన్ తక్కురీ మల్లేశం,చెట్పల్లి సుధాకర్, ప్రభాత్ సింగ్ ఠాగూర్,కత్రోజ్ గిరి,రామకృష్ణ రెడ్డి,ఏనుగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు

**సూర్య, గొల్లపల్లి**



గొల్లపెల్లి మండల కేంద్రంలో శనివారం విశ్వ మేధావి భారత రత్న డాక్టర్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా గొల్లపెల్లి మండల కేంద్రం లో సామాజిక సేవ కార్యకర్త గంగాధర మధుసూదన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహా నికి పువ్వులు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతగా, దళితుల బహుజనుల హక్కుల కోసం పోరాడిన నాయకుడిగా, సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచారు.1990 లో భారత రత్న పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో చిర్ర దిలీప్ న్యాయవాది, జేరిపోతుల నరేష్, కోమల్ల జలంధర్, ఎనగందుల సురేష్, వేల్పుల రాజేష్, ముప్పాల మహిపాల్, గొల్లపల్లి వెంకటేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రోళ్ళవాగు ప్రాజెక్ట్‌కి అనుమతులు వేగవంతం చేయండి

**- కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌ని కోరిన ఎంపీ అర్వింద్**

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో గల రోళ్ళ వాగు ప్రాజెక్ట్‌కి సంబంధించి అనుమతుల విషయంలో వేగవంతం చేయాలని కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌ని, నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు అర్వింద్ ధర్మపురి కోరారు. ఇటీవల జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, ఇట్టి అనుమతుల విషయంలో చొరవ తీసుకోవాలని ఎంపీ అర్వింద్‌ని కోరారు. ఈ సందర్భంగా ఢిల్లీలోని మంత్రి కార్యాలయంలో కలిసి విన్నవించారు. అంతేకాకుండా జగిత్యాల అర్బన్ మండలంలో అర్బన్ ఫారెస్ట్‌ల అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం నగర్ వన్ యోజన పథకం కింద రెండు కోట్లు మంజూరు చేసిందని, ఇందులో ఇదివరకే 1.4 కోట్ల రూపాయలు విడుదల కాగా, 60 లక్షల రూపాయలు విడుదల కావలసి ఉందని, వాటిని తక్షణమే విడుదల చేయాలని కోరారు.సమస్యలను విన్న మంత్రి,త్వరతగతిన పరిష్కరించి నిధులు విడుదల చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్, కేంద్ర మంత్రికి ధన్యవాదాలు తెలియజేసారు.

## ఎన్నికల విధులు ఎన్నికల నిబంధనలకు లోబడి నిర్వర్తించాలి


**సూర్య మేడిపల్లి భీమారం**



ఈ నెల 11న నిర్వహించే ఎన్నికల విధివిధానాలపై శనివారం రోజు భీమారం మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ట్రైనింగ్ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్ ట్రైనీలో ఉన్న పిఓలకు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కీలకమైన సూచనలు, మార్గదర్శకాలు అందించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిస్థాయిలో ఎన్నికల నిబంధనలు అనుసరించి నిర్వహించాలనే బాధ్యత పిఓలకు ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి డీఈవో కె రాము, భీమారం ఎంపీడీవో నీరజ, జోనల్ అధికారి ఎంఈఓ వై మధుసూదన్ రెడ్డిలు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి, పిఎంపిల సంఘం జిల్లా అధ్యక్షునిగా కుసుమ శంకర్

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని భాగ్యరాజా ఫంక్షన్ హాల్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యం లో శనివారం ఆర్ఎంపి పిఎంపీల సంఘం జిల్లా కార్యవర్గాన్ని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా కుసుమ శంకర్(పెగడపల్లి), ప్రధాన కార్యదర్శిగా కంది చంద్రశేఖర రావు(బీర్పూర్), కోశాధికారిగా గూడ లక్ష్మీనారాయణ (గొల్లపల్లి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.జోనల్ అధ్య క్షులు దొంతుల మనోహర్, రాష్ట్ర అధికార ప్రతినిధి బెజ్జంకి రవీందర్, జోనల్ ప్రధాన కార్యదర్శి చెన్నమాధవుని నరసింహారాజు, జోనల్ కోశా ధికారి కాసం రవీందర్ రెడ్డి, జోనల్ గౌరవ అధ్యక్షులు మిట్టపల్లి రాజ మల్లు, జోనల్ ఎథిక్స్ కమిటీ చైర్మన్ కంకణాల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగినాయి. పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసమూర్తి, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రవీందర్ రెడ్డి, సంపత్, రవీందర్ రెడ్డి, జిల్లాలోని 18 మండలాలు, మూడు పట్టణ కమిటీ, మూడు డివిజన్ల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కోశాధికారులు పాల్గొన్నారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కుసుమ శంకర్ మాట్లాడుతూ ఆర్ఎంపి పిఎంపి సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తనపై ఎంతో నమ్మకంతో అవకాశం కల్పించిన అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తు జిల్లాను ఆదర్శవంతంగా తీర్చిదిద్దానని అన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

పెద్దపల్లి

ఆదివారం 7 డిసెంబర్ 2025




## జాతీయస్థాయి కరాటే పోటీల్లో వేద వ్యాస పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**- విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



జాతీయస్థాయి కరాటే పోటీల్లో వేద వ్యాస పాఠశాల విద్యార్థుల ప్రతిభ కనబరిచారు.నవంబర్ 27 నుండి డిసెంబర్ 1 వరకు ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నంలో నిర్వహించిన 28వ ఒకినావా మార్షల్ ఆర్ట్స్ జాతీయ ఛాంపియన్షిప్ లో తెలంగాణ నుండి పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వేదవ్యాస హై స్కూల్ విద్యార్థులు 17 మంది కటా మరియు స్పారింగ్ లో పాల్గొనగ అండర్ నైన్ ఇయర్స్ బాలికల విభాగంలో వినూత్న గోల్డ్ మెడల్ సాధించారు. రిత్విక,ధనస్విని,సాత్వికలు సిల్వర్ మెడల్,అనీహశ్రీ,శివాన్విత,మౌనవిక లు బ్రాంజ్ మెడల్స్ సాధించారు.అలాగే బాలుర అండర్ నైన్ ఇయర్స్ స్పారింగ్ లో మోక్షిత్ గోల్డ్ మెడల్ సాధించగా హిమాన్షు సిల్వర్ మెడల్,అశుతోష్ రామ్, రియాన్ష్,అఖిల్ ప్రీతం,హన్షిత్ బ్రాంజ్ మెడల్ సాధించారు.అండర్ 17 ఇయర్స్ స్పారింగ్ విభాగంలో నిహారిక గోల్డ్ మెడల్ సాధించగా శరణ్య సిల్వర్ మెడల్,అండర్ 19 ఇయర్స్ బాలికల విభాగంలో చందన సిల్వర్ మెడల్ సాధించగా అండర్ 14 బాలుర విభాగంలో చరణ్ తేజ్ బ్రాంజ్ మెడల్ సాధించారు.వీరిని పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష వారి చాంబర్లో అభినందించారు.విద్యార్థి దశలో కరాటే శిక్షణ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో చీఫ్ ఇన్స్ట్రక్టర్ కలువల రమేష్,పాఠశాల కరస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్,డైరెక్టర్ దివాకర్ మరియు జూపాక సౌమ్య,ప్రిన్సిపల్ సదయ్య,గ్రాండ్ మాస్టర్ మొండయ్య,డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ సంపత్ కుమార్ లు పాల్గొన్నారు.

## హెూమ్ గార్డ్స్ సేవలు భేష్

**-పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

**సూర్య-గోదావరిఖని:**



పోలీసు శాఖలో హెూంగార్డుల సేవలు భేష్ అని, విధి నిర్వహణలో హెూంగార్డుల త్యాగం, బలిదానాలు మరువలేనివని, ప్రశంసనీయమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. ఈ మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ లో శనివారం 63వ హెూంగార్డు రైజింగ్ డే వేడుకల సందర్భంగా హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్ లో హెూంగార్డ్ సిబ్బంది పరేడ్ నిర్వహించారు. ఈ పరేడ్ కి కమాండర్ గా హెూంగార్డ్ ఆర్ఐ పెద్దన్న వ్యవహరించారు. పరేడ్ కి పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథులుగా హాజరై గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ హెూంగార్డులు శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్, క్రైమ్ నివారణ, కమ్యూనిటీ పోలీసింగ్, విపత్తు నిర్వహణ వంటి విభాగాల్లో అత్యుత్తమ పనితీరును కనబరుస్తు అత్యవసర పరిస్థితుల్లో హెూమ్ గార్డులు చూపే అంకితభావం ప్రశంసనీయం అన్నారు. జిల్లా హెూమ్ గార్డ్ సిబ్బంది ప్రతి డ్యూటీని బాధ్యతగా నిర్వహించే వారి క్రమశిక్షణ, సేవాస్ఫూర్తి పోలీస్ శాఖకు గర్వకారణం అన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన హెూంగార్డులకు ఈ సందర్భంగా సీపీ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ పరేడ్ కార్యక్రమంలో కమిషనరేట్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ కె.శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి నాగేంద్ర గౌడ్, ఏఆర్ ఏసిపి ప్రతాప్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, ఆర్ఐ లు దామోదర్ శ్రీనివాస్, శేఖర్, మల్లేశం, సంపత్, ఆర్ఎస్ఐలు, హెూంగార్డ్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లలను ప్రోత్సహిస్తే వారి నైపుణ్యం వెలికి వస్తుంది

**- మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

మండలంలోని స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమం మండల ఐ ఇ ఆర్ పి సుమలత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీరాంపూర్ మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ హాజరై మాట్లాడుతూ..దివ్యాంగత్వం అనేది ఒక వరంగా భావించాలని తల్లిదండ్రులు అసహనంతో పిల్లల్ని చూడకూడదని వారిని ప్రేమ ఆప్యాయలతో చూస్తూ ప్రోత్సహించినట్లయితే వాళ్లలో ఉండేటటువంటి ప్రత్యేక నైపుణ్యాలు బయటికి వచ్చేఅవకాశాలు ఉంటాయి అన్నారు.మరో అతిథి శ్రీరాంపూర్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు ఎన్.సునీత మాట్లాడుతూ..పిల్లల మనసు నొప్పించకుండా తల్లిదండ్రులుగా మన బాధ్యతను నిర్వహిస్తే పిల్లలు వారు సమగ్రంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు.అలాగే శ్రీరాంపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అత్తె రాజారాం మాట్లాడుతూ..ప్రపంచ ప్రఖ్యాతి చెందిన వివిధ క్రీడాకారులు రచయితలు కళాకారులు ఉదాహరణలు సుధా చంద్రన్,హెలెన్ కెల్లర్,రవీంద్ర జైన్,స్టీఫెన్ హాకింగ్ లాంటి ప్రపంచ ప్రఖ్యాతి చెందిన దివ్యాంగులను ఉదాహరిస్తూ ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లి ప్రపంచ విజేతలుగా ప్రశంసలు అందుకున్నారని అందుకు తల్లిదండ్రుల ప్రోత్సాహం కచ్చితంగా ఉండాలని తెలిపారు.మండల ఐఆర్పి సుమలత మాట్లాడుతూ.తల్లిదండ్రులు ఓపికతో సేవలు చేస్తే పిల్లల యొక్క భవిష్యత్తుకు బాగుంటుందని,ప్రభుత్వపరంగా వచ్చే వివిధ రకాలైనటువంటి ప్రోత్సాహకాలను తెలియజేశారు.శ్రీరాంపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్వైజర్ శ్రీమతి సరోజన మాట్లాడుతూ తల్లిదండ్రులుగా జన్యు లోపం,మేనరిక సంబంధాల వలన పిల్లల్లో కొన్ని వైకల్యాలు వస్తాయని వాటిని ప్రోత్సహించకుండా ఉంటే పిల్లలు వైకల్యంతో జన్మించరని తెలియజేశారు.అనంతరం దివ్యాంగ పిల్లలకు



వివిధ క్రీడలు నిర్వహించి అందరికీ అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ప్రాథమిక పాఠశాల ఎస్ఐ కాలనీ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కె స్వప్న,మండలంలోని వివిధ గ్రామాల నుండి విచ్చేసిన దివ్యాంగ పిల్లలు,వారి తల్లిదండ్రులు సిఆర్పిలు,ఎంఆర్పి సిబ్బంది పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్ లు నెరవేర్చాలి

**- తర్వాతే ఎఫ్ ఆర్ ఎస్ విధానం ప్రవేశపెట్టాలి**

**- సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు తిప్పని తిరుపతి**

**సూర్య - పెద్దపల్లి రూరల్**



రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చిన తర్వాతే పేస్ రికగ్నైజ్ సిస్టం విధానాన్ని ప్రవేశపెట్టాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు తిప్పని తిరుపతి , రాష్ట్ర నాయకులు కుంభాల సుధాకర్ లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ పే స్కేల్, ఉద్యోగ భద్రత అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రావణ్ రహీముద్దీన్, శ్రీనివాస్, శ్రీలత , సంపత్ తదితరులు ఉన్నారు.

## జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థిని ప్రతిభ

**సూర్య - సుల్తానాబాద్**



పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన ఎన్టీపీసీ లో నిర్వహించిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన లో పూసాల ప్రభుత్వ పాఠశాలలో 8 వ తరగతి విద్యార్థిని పెగడ శ్రీనిధి తయారు చేసిన ఎమర్జింగ్ టెక్నాలజీ స్మార్ట్ క్లాస్ ప్రాజెక్టు ప్రదర్శించి ద్వితీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా. మండల విద్యాధికారి యం. రాజయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీనిధిని అభినందించారు.

## బాధిత కుటుంబానికి బీమా చెక్ అందజేత

**సూర్య - పెద్దపల్లి రూరల్**




చర్లపల్లి గ్రామానికి చెందిన మాదాసు మల్లయ్య శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ చంద్రమౌళి ద్వారా ఏ ఐ పి ప్లాన్ 32705/- రూపాయల పాలసీ తీసుకున్నారు. పాలసీ తీసుకున్న 7నెలలకి మల్లయ్య అనారోగ్య సమస్య ద్వారా మరణించారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా మంజూరు అయిన 5,73, 750/-రూపాయల చెక్కుని నామిని అయిన మాదాసు సునీత కంపెనీ డీజీఎం గంగుల సతీష్ కుమార్ ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం వెంకట్రాజం , బ్రాంచ్ మేనేజర్ మహేందర్ , సేల్స్ మేనేజర్ నరేష్ ,డెవోలోప్మెంట్ ఆఫీజర్స్ చంద్రమౌళి, నరసింహం, సేల్స్ ఆఫీసర్స్ సింహాచలం జగన్, మోతె వెంకటేష్, క్యాతం యోనా పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**-ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల కన్వీనర్ జూపాక ఉమామహేశ్వర్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల కన్వీనర్ జూపాక ఉమామహేశ్వర్ అన్నారు.మండల కేంద్రంలో అంబేద్కర్ 69 వర్ధంతి వేడుకలు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించా రు.ఈ కార్యక్రమంలో.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు తాండ్ర రాజేష్,ఉపాధ్యక్షులు గోవర్ధన్,శివకుమార్,కార్యవర్గ సభ్యులు పృథ్వి నేత్ర,లోకేష్,రమేష్,జగదీష్,రాజేష్,నిదానపురం దేవయ్య, సాంస్కృతిక శాఖ మండల అధ్యక్షులు బర్ల తిరుపతి,పాత్రికేయులు బందెల శ్రీనివాస్,జిలుకర రమేష్,రామగల్ల సురేష్,మరియు దేవామణి ,శ్రీకాంత్, స్వాతి,కావ్య,అశోక్,విద్యార్థిని విద్యార్థులు,సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సీ మహిళలకు బీసీ " సీ " సర్టిఫికెట్

## - రద్దు చేయాలని బిసి సర్పంచ్ అభ్యర్థుల తహశీల్దార్ కార్యాలయం ముందు బైఠాయింపు

**సూర్య - సుల్తానాబాద్**

మండలంలోని తోగర్రాయి గ్రామానికి చెందిన ఎస్సీ మహిళా చిలుక ప్రవంతి బీసీ " సీ " సర్టిఫికెట్ తీసుకొని సర్పంచ్ గా నామినేషన్ దాఖలు చేయడం నిరసిస్తూ గ్రామంలోని వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో బిసి సర్పంచ్ అభ్యర్థులు శనివారం సుల్తానాబాద్ తహశీల్దారు కార్యాలయానికి తరలి వచ్చి ఏస్సీ మహిళకు ఇచ్చిన బీసీ "సీ" సర్టిఫికెట్ వెంటనే రద్దు చేయాలని కార్యాలయం ముందు ఆందోళన చేశారు. అనంతరం తహశీల్దార్ గిరికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ బీసీ మహిళలకు వచ్చిన అవకాశాన్ని ఎస్సీ వర్గానికి చెందిన మహిళ క్రిస్టియన్ మతం స్వీకరించి బీసీ "సి" సర్టిఫికెట్ తీసుకోసి బీసీ మహిళకు కేటా



యించిన తొగర్రాయి సర్పంచ్ స్థానానికి నామినేషన్ వేయడం, బీసీల హక్కులను హరించడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ మహిళల హక్కులను కాలరాయాలని తీసుకున్న సర్టిఫికేట్ ను అధికారులు రద్దు చేయాలని కోరారు. కేవలం సర్పంచ్ ఎన్నికల కోసమే బీసీ " సీ " సర్టిఫికెట్ తీసుకోవడం జరిగిందినీ వారు ఆరోపించారు. స్పందించి బీసీ మహిళలకు న్యాయం చేయాలని, తక్షణమే సర్టిఫికెట్ రద్దు చేయాలని కోరారు. సర్టిఫికెట్ రద్దు చేయకుంటే ఆందోళన ఉద్రుతం చేస్తామన్నారు, ఆందోళనకు గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, నాయకులు బోయిని రాజమల్లయ్య, సూర శ్యామ్ లతోపాటు తదితరులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండ మురళి, శ్రీనివాస్, రాయమల్లు, గ్రామస్తులు చంద్రమౌళి, శంకరయ్య, భాస్కర్ రెడ్డి, శేఖర్, శంకరయ్య, కొమురయ్య, తిరుమల, రాధా, తార,భూలక్ష్మి, తోపాటు తదితరులున్నారు.

**- తహసిల్దార్ గిరి వివరణ.**

నిబంధనల ప్రకారమే చిలుక ప్రవంతికి సర్టిఫికెట్ జారీ చేయడం జరిగిందని, ఇందులో తమ తప్పేం లేదని తహసిల్దార్ గిరి వివరణ ఇచ్చారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



భారత రాజ్యాంగ నిర్మాత, స్వర్గీయ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు శనివారం హుజురాబాద్ పట్టణంలో ఉద్యోగులు, ప్రజా సంఘాల, ఏబివిపి నాయకుల ఆధ్వర్యంలో వేర్వేరుగా ఘనంగా జరిగాయి. అంబేద్కర్ చౌరస్తా వద్ద, అంబేద్కర్ విగ్రహానికి, బస్టాండ్‌లో డిఎం రవీంద్ర నాథ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, అంబేద్కర్ జయంతోత్సవ కమిటి చైర్మన్ మారెపల్లి శ్రీనివాస్, టిజెఎస్ రాష్ట్ర నాయకులు ముక్కెర రాజు, కార్యదర్శి కలవల మల్లయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్, తునికి సమ్మయ్య, సొల్లు బాబు, డికె రమేష్, పంజాల శ్రీధర్, ఎండి. ఇమ్రాన్, నేరటి రమేష్, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, రుద్రారపు కుమార్, సిరిపాటి వేణు, రవీందర్, ఇల్లందుల సమ్మయ్య, వేల్పుల రత్నం, వేల్పుల ప్రభాకర్, చందుపట్ల బాబు, కొలిపాక మహేష్, గడిపే రాజు, అంబాల రవీందర్, సొల్లు సునీత, గడిపే రాజు, ముత్యం రాజు,ఏబివిపి నాయకులు కొయ్యడ అంజి,అభిలాష్ పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థి పై ఫిర్యాదు

**సూర్య ఎలిగేడు**



లాలపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు నామినేషన్ వేసిన సర్పంచ్ అభ్యర్థి ఏలేటి వెంకట్ రెడ్డిపై శనివారం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి, ఎంపిడివో భాస్కర్ రావుకు పిర్యాదు చేసినట్లు మరో సర్పంచ్ అభ్యర్థి బాసం పల్లి రాజేష్ తెలిపారు.ఏలేటి వెంకట్ రెడ్డి ఇప్పటికే ఎలిగేడ్ సింగిల్ విండో డైరెక్టర్‌గా కొనసాగుతున్నాడని అభ్యంతరం వ్యక్తం చేశారు.దీని పై పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాం రెడ్డి, మాజీ అధ్యక్షులు తానిపర్తి మోహన్ రావు, నాయకులు న్యాతరి పోచయ్య, బద్దం తిరుపతి రెడ్డి,బాసంపల్లి వినోద్, సుజికి రాజేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ఎన్నికల పరిశీలకుడి పర్యటన

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు, సుల్తాన్ పూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల క్లస్టర్ ల ను శనివారం రాష్ట్ర ఎన్నికలపరిశీలకులు ఏనుగు నర్సింహా రెడ్డి (అదనపు కలెక్టర్) పరిశీలించారు. ఎన్నికల క్లస్టర్లలో నామినేషన్ల స్క్రూటీ తీరును పరిశీలించారు. సర్వీస్ ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ అభ్యర్థుల ఎన్నికల ఖర్చు పట్టికల సమర్పించుట పై సంబంధిత అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ యాకన్న, ఎంపీడీవో భాస్కర్ రావు, ఎన్నికల అధికారులు ఉన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

**సూర్య - మానకొండూర్**



హుజరాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు పరీక్ష పాలను పంపిణీ చేశారు.మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలికల(ఎం.జె.పి)లో పదవ తరగతి, ఇంటర్ చదువుతున్న 94 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జి.లావణ్య మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి మంచి ఫలితాలు తీసుకురావాలన్నారు. తల్లిదండ్రులకు విద్యాలయానికి మంచి పేరు తీసుకురావాలని, మాతృమూర్తి పేరున మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి విద్యార్థులకు సేవా కార్యక్రమం చేయడాన్ని అభినందించారు. ట్రస్టు నిర్వాహకులు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరము ప్రభుత్వ సెక్టార్లలో చదివే 10,000 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జి.లావణ్య ఉపాధ్యాయ బృందము,రిటైర్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ సురేష్ బాబు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ముగిసిన నామినేషన్ల పరిశీలన

**సూర్య - సుల్తానాబాద్**

మండల పరిధిలోని గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన శనివారంతో ముగిసింది. 118 సర్పంచ్ అభ్యర్థులు, 566 వార్డు సభ్యులు నామినేషన్లు చెల్లుబాటు అయినట్లు అధికారులు తెలిపారు.వార్డు సభ్యుల నామినేషన్లలో గర్రెపల్లి - 1, మంచెరామి - 2 నామినేషన్లు తిరస్కరించారు. 27 సర్పంచ్ పదవులకు గాను నారాయణరావు పల్లి గ్రామంలో ఒకే నామినేషన్ రావడంతో సర్పంచ్ స్థానం ఏకగ్రీవం అయ్యింది. 246 వార్డుల స్థానాలకు గాను 245 వార్డులలోనే నామినేషన్లు దాఖలు కాగా 245 వార్డు సభ్యుల 39 స్థానాల్లో సింగిల్ నామినేషన్ వచ్చినట్లు అధికారులు తెలిపారు.

## అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం గర్జనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంగాల శ్రీనివాస్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రేమ సాగర్, బలరాం, మంజుల, శ్రీనివాస్, కవిత,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలందించిన రాజేశంకు ప్రశంస పత్రం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా ఉత్తమ సేవలందించిన హెూంగార్డు రాజేశంకు ప్రశంస పత్రము అందించారు. 63 వ హెూంగార్డ్ రైసింగ్ డే సందర్భంగా ప్రశంస పత్రం అందుకోవటం సంతోషంగా ఉందని రాజేశం హర్షం వ్యక్తం చేశారు.

## జిల్లా కోర్టు సముదాయాల నిర్మాణం కోసం స్థల పరిశీలన

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని రాఘవ పూర్ గ్రామంలోని 1072 సర్వే నంబర్ లో జిల్లా కోర్టు సముదాయాల నిర్మాణం కోసం హైకోర్టు జడ్జి లక్ష్మీనారాయణ అలిశెట్టి, పెద్దపెల్లి జిల్లా జడ్జి సునీత కుంచాలతో కలిసి శనివారం స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ భుక్య రాంరెడ్డి, ఆర్డీవో గంగయ్య, ఏసీపీ గజ్జి కృష్ణ,తహశీల్దార్ రాజయ్య, ఏజిపి ఉప్పు రాజు,బార్ అసోసియేషన్ అధ్యక్షులు లకిడి భాస్కర్, మాజీ సర్పంచ్ ఆడపు వెంకటేశం, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో ఎన్నికలే నిర్వహణ

**- కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు**

**- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

**సూర్య- సుల్తానాబాద్**



పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శాంతియుత వాతావరణంలో ఎన్నికలే నిర్వహణ లక్ష్యంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల చేస్తున్నట్లు పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. శనివారం సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుబ్బపల్లి వద్ద వాహన తనిఖీలు చేపడుతున్న స్టాటిక్ సర్వేలేయన్స్ చెక్ పోస్ట్‌ను రామగుండం కమీషనర్ అంబర్ కిషోర్ ఝా సందర్శించారు. వాహన తనిఖీల వివరాల రిజిస్టర్ ను సీపీ తనిఖీ చేశారు. ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను అక్రమ రవాణాకు ప్రయత్నించే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం కేసులు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి,అట్టి వాహనాల వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. సిబ్బంది వాహనాలను తనిఖీ సమయంలో తగిన జాగ్రత్తలు, స్వీయ రక్షణ చర్యలు తీసుకోవాలని, ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పెద్దపల్లి జోన్ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన అన్ని చెక్ పోస్ట్‌ల్ వద్ద నిత్యం వాహన తనిఖీలు చేపట్టడం జరుగుతుందని సీపీ తెలిపారు. అనంతరం గర్రెపల్లి గ్రామం మేజర్ గ్రామ పంచాయతీ, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పోలీస్ కమీషనర్ సందర్శించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటులు చేస్తున్నట్లు తెలిపారు. కమీషనర్ వెంట సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి,ఎస్ఐ చంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం కొండపాక గ్రామంలో శనివారం తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయిందాల అంజన్న ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అంజన్నతో పాటు పార్టీలకతీతంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ దళితులు, బహుజనులు, మైనార్టీలు ఏకమై రాజ్యాంగాన్ని పరిరక్షించాలని, పౌరులందరూ స్వేచ్ఛగా, సమానత్వంగా, నిర్భయంగా జీవించేలా భారత రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ హక్కులు కల్పించాడని అన్నాడు. అంతే కాకుండా భారత దేశ ఆర్థిక వ్యవస్థతో పాటు మహిళల అభివృద్ధికి కృషి చేశాడని వివరించాడు. ఈ కార్యక్రమంలో రామగుండం రాజ్ కుమార్, రమేష్, గిరిబాబు, భూమయ్య, శ్రీనివాస్, మందగోని శ్రీనివాస్, ఆవాల రామకృష్ణ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## 24 గంటల్లోనే దొంగను పట్టుకున్న పోలీసులు

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం కేంద్రంలో శనివారం బోరు మోటార్ సామగ్రి దొంగతనం జరిగింది. దొంగతనం జరిగిన 24 గంటల్లోనే పోలీసులు కేసును ఛేదించారు. మోతే సంతోష్ను అరెస్ట్ చేసి దొంగలించిన సామగ్రిని రికవరీ చేసి నిందితుడిని జైలుకు పంపించామని ఎస్సై వేముల లక్ష్మన్ తెలిపారు.

# ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన అదనపు (రెవెన్యూ) కలెక్టర్ లక్ష్మి కిరణ్ , ఆర్డిఓ మహేశ్వర్

**సూర్య కరీంనగర్**



జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాంను శనివారం అదనపు కలెక్టర్ (రెవిన్యూ) లక్ష్మి కిరణ్,ఆర్డిఓ కే.మహేశ్వ ర్‌తో రాజకీయ పార్టీ ప్రతినిధిలతో కలసి పరిశీ లించారు. ఈ సందర్భంగా అదరపు కలెక్టర్ (రెవిన్యూ) లక్ష్మి కిరణ్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్ధేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎంల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదాం వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహి స్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈవియం గదుల వి వి ప్యాట్ గదుల ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కె.మహేశ్వర్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బిఆర్ ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్, సిపిఐఎం పార్టీ ప్రతినిధి మిల్కురి వాసుదేవ రెడ్డి, ఎంఐఎం పార్టీ ప్రతినిది బర్కత్ ఆలీ, బిఎస్పీ పార్టీ ప్రతినిధి సిరిసిల్ల రాజయ్య ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## రాష్టస్థాయి యస్.జి.ఎఫ్ చెస్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థి

**సూర్య కరీంనగర్**



ఈ నెల 07/12/2025 నుండి 09/12/2025వ తేదీ వరకు తెలంగాణ పాఠశాల క్రీడా సమాఖ్య ఆద్వర్యంలో పెద్దపల్లి జిల్లాలో జర గనున్న 69 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్-14(బాల బాలికల) చెస్ ఛాంపియన్ షిప్ పోటీలకు స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి సి.హెచ్ కశ్యప్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. అదేవిధంగా ఇటీవల స్థానిక అనూప్ చెస్ అకాడెమీలో జరిగిన అండర్-14(బాల బాలికల) ఉమ్మడి జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో సి.హెచ్ కశ్యప్ అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని పాఠశాల చైర్మన్ డా.ఇ.ప్రసాదరావు మరియు డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వి.యు.యం.ప్రసాద్, కె.హన్మంతరావు, ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యుడు గోపికృష్ణ, సమన్వయ కర్తలు నాగరాజు, రాము, వ్యాయామ ఉపాధ్యాయుడు సాజన్, రాజులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 14న అల్ఫోర్స్ మ్యాథ్ ఒలింపియాడ్ "AMAT-2025"

**సూర్య కరీంనగర్**



శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా డిసెంబర్ 14న తెలంగాణ వ్యాప్తంగా అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో 3-10 తరగతుల CBSE, స్టేట్, ICSE విద్యార్థులకు AMAT-2025 పరీక్ష నిర్వహిస్తున్నట్టు అల్ఫోర్స్ అధినేత డా. వి. నరేందర్ రెడ్డి తెలిపారు. ఉదయం 10 నుండి 11 గంటల వరకు జరిగే ఈ పరీక్ష 100 మార్కులకు, ప్రతి సరైన జవాబుకు 4 మార్కులు, తప్పు జవాబుకు -1 మార్కు విధానం ఉంటుందని తెలిపారు. ప్రతి తరగతిలో టాప్ 20 మందికి ప్రశంసాపత్రాలు, టాప్ 3 మందికి వరుసగా 5000, 3000,2000 నగదు బహుమతులతో పాటు జ్ఞాపికలు అందజేయనున్నా రు. విజేతలకు డిసెంబర్ 22న జరగనున్న రామానుజన్ జయంతి కార్య క్రమంలో అవార్డులు ప్రదానం చేస్తారు. ఆసక్తి ఉన్న వారు ఈనెల 12లోగా పేరు నమోదు చేసుకోవాలని, వివరాలకు 92469 34441, 92469 34456, 93982 30614 నంబర్లను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది, గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

**సూర్య తిమ్మాపూర్**

భారత రాజ్యాంగ నిర్మాత,విశ్వవిజ్ఞాని,భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా దేశానికి దశ,దిశ చూపిన మహానుభావుడని ఆల్ ఇండి యా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి అన్నారు. నేడు అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు వంతడుపుల సంపత్, మాతంగి లక్ష్మణ్,పారునంది జలపతి, అంబాల సతీష్, కోయడ మురళి, సముద్రాల మల్లేష్, ఎల్కతుర్తి అనిల్,మహేష్ పాల్గొన్నారు.



## రాష్టస్థాయి స్విమ్మింగ్ పోటీలకు లెజెండ్ విద్యార్థి

**సూర్య కరీంనగర్ టౌన్**




రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు స్థానిక భగత్ నగర్‌లోని లెజెండ్ ఉన్నత పాఠశాల విద్యార్థిని శ్రేష్ట నందిని ఎంపికయ్యింది. ఈనెల 8 నుండి మూడు రోజులపాటు ఆదిలాబాద్‌లో జరగనున్న 36వ సౌత్ జోన్ ఆక్వాటిక్ ఛాంపియన్షిప్ పోటీ లలో ఆమె పాల్గొనున్నది. లెజెండ్ ఉన్నత పాఠశా లలో 8వ తరగతి చదువుతున్న శ్రేష్ట నందిని రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీ లకు ఎంపిక కావడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ రాజయ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శాతవాహనలో దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయ వాలీబాల్ సెలక్షన్స్

**సూర్య కరీంనగర్**



శాతవాహన విశ్వవిద్యాలయ క్రీడా మైదానంలో సౌత్ జోన్ అంతర విశ్వ విద్యాలయ వాలీబాల్ టోర్నమెంట్ ఈనెల 10 నుండి 14 వరకు కాకినాడ జెఎన్టియులో జరగనుండగాశాతవాహన విశ్వవిద్యాలయంలోఎంపికలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో అత్యున్నత ప్రతిభ చూపించి చూపించి విశ్వవిద్యాలయానికి బహుమతులు తీసుకువచ్చి విశ్వ విద్యాలయ పేరు నిలబెట్టాల్సిందిగా కోరుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని చదువులతోపాటు విద్యార్థులు క్రీడలలో కూడా మెరుగ్గా రాణించి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంచుకోవాలని సూచిస్తూ అంతర్ విశ్వవిద్యాలయ పోటీలలో బహుమతులు తీసుకురావడానికి విద్యార్థులకు కావలసిన శిక్షణ ఇప్పించగలనని అవసరమైతే హైదరాబాద్ నుండి ఇతర ప్రదేశాల నుండి వ్యాయామ అధికారులను, శిక్షకులను పిలిపించి తగిన శిక్షణ ఇప్పిస్తానని విశ్వవిద్యాలయం చదువుల్లోనే కాకుండా క్రీడలలో కూడా ముందుండాలని పిలుపునిచ్చారు. ఓఎస్‌డిటు విసి డాక్టర్ హరికాంత్ మాటా ్లడుతూ క్రీడాకారులు విశ్వవిద్యాలయాలకి, తాము చదివిన విద్యాసంస్థలకు, తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ నజీముద్దీన్ మునా వర్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ డా. మనోజ్ కుమార్, పిఆర్‌ఓ, పిడి విజయకు మార్, వివిధ కళాశాలల వ్యాయామ అధికారులు దినేష్, నాగేశ్వరరావు, శ్రీనాథ్, సతీష్ రాజు వివిధ కళాశాలల క్రీడాకారులు పాల్గొన్నారు.

## రాష్టస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఇక్రా జేమ్స్ విద్యార్థులు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ రూరల్ మండలం బోమ్మకల్ రజ్వీచమన్ పరిధి లోని ఇక్రా జెమ్స్ ఇంటర్నేష నల్ స్కూల్ విద్యార్థులు ఇటీ వల కరీంనగర్‌లో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో మొదటి బహుమతిని పొందారని స్కూల్ కరస్పాండెంట్ రఫీఖ్ తెలిపారు. విద్యార్థులజి వినూత్న ప్రాజెక్ట్ రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు కూడా ఎంపికైందని అన్నారు. భవిష్యత్త్‌లో ప్రతి విద్యార్థి ని, సైన్స్ విద్యను ప్రోత్సహిస్తమని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారి మొండయ్య, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ తనిఖీలు

**- నెంబర్ ప్లేట్ లేని 73 వాహనాలపై జరిమానా**

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు, శనివారం నాడు కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ అధికారులు నగ రంలో విస్తృత వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ తనిఖీల లో, ముఖ్యంగా కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలలో, సరైన నెంబర్ ప్లేట్లు (రిజిస్ట్రేషన్ ప్లేట్లు) లేని వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా మొత్తం 73 వాహనాలను గుర్తించి, వాటి యజమానులపై మోటార్ వాహనాల చట్టం ప్రకారం జరిమానాలు విధిం చారు. జరిమానాలు విధించిన అనంతరం, ఆయా వాహనాలకు తక్షణమే సరైన నెంబర్ ప్లేట్లను బిగింపజేసి పంపినట్లు కరీంనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టరు కరీంఉల్లాఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కరీం ఉల్లాఖాన్ మాట్లా డుతూ, పౌరులు రోడ్డు భద్రతా నియమాలను, ట్రాఫిక్ నిబంధనలను తప్ప నిసరిగా పాటించాలని,సరైన నెంబర్ ప్లేట్లు కలిగి ఉండటం చట్ట ప్రకారం అత్యవసరమని, భవిష్యత్తులో కూడా ఇటువంటి తనిఖీలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## ఆసిఫ్ నగర్ (బావు పేట) మాజీ సర్పంచ్ కడారి శ్రీనివాస్ బిజెపి నుండి సస్పెండ్

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ రూరల్ మండలం ఆసిఫ్ నగర్ (బావు పేట) మాజీ సర్పంచ్ కడారి శ్రీనివాస్‌ను భారతీయ జనతా పార్టీ సస్పెండ్ చేసింది. ఈ మేరకు శనివారం రోజున కొత్తపల్లి రూరల్ మండల అధ్యక్షులు కుంట తిరుపతి ఆయనను సస్పెండ్ చేస్తూ ప్రకటన విడుదల చేశారు. కడారి శ్రీనివాస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందుకు పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు కుంట తిరుపతి తెలిపారు. కడారి శ్రీనివాస్ ప్రాథమిక సభ్యత్వాన్ని కూడా రద్దుచేసి, తగిన చర్యలు తీసుకోవాలని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డిని కోరినట్లు తెలిపారు.

## మేము సైతం యువసేన ఫౌండేషన్ చేత బ్లాంకెట్ల పంపిణీ

**సూర్య కరీంనగర్**



చలికాలం నేపథ్యంలో నిరుపేద కుటుంబాలకు సహాయం అందించే ఉద్దే శంతో మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇనుగుర్తి శ్వేత పుట్టినరోజు సందర్భంగా ఆమె తల్లిదండ్రులు, నందన కరుణాకర్ స్నేహ కుటుంబ సభ్యులు కలిసి బ్లాంకెట్లను పంపిణీ చేశారు. గుడిసెలలో చలికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఈ కార్యక్రమం ఉపశమనం కలిగించిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో 'ఓటు'పై అవగాహన కార్యక్రమం

**- తాగుడు, డబ్బుకు ఓటు అమ్ముకోవద్దని పిలుపు**

**సూర్య గన్నేరువరం**

గునుకుల కొండాపూర్, మాదాపూర్ గ్రామాల్లో తెలంగాణ రైతు కూలి సంఘం (AIKMKS) ఆధ్వర్యంలో రణం రవన్న ఓటు అవగాహన కార్య క్రమం నిర్వహించారు. పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థులు యువతను మత్తు లో ముంచి ఓట్లు కొనే ప్రయత్నాలు చేస్తున్నాయని, ప్రజల సమస్యలను పక్కనబెట్టి డబ్బు-మందుతో మభ్యపెట్టే రాజకీయాలను ఎదిరించాలని నేత లు పిలుపునిచ్చారు. తాగుడు కోసం ఓటు అమ్ముకోవడం గ్రామాల భవిష్య త్తును పాడుచేస్తుందని, నిజాయితీగల అభ్యర్థులను ఎన్నుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో AIKMKS కరీంనగర్ అధ్యక్షుడు భామండ్ల రవీందర్, కార్యదర్శి మాషం ఆంజనేయులు పాల్గొన్నారు.



# భారతీయ సంస్కృతికి ప్రతీక యోగ...

**- రాష్ట్ర యోగా పతక విజేతలకు మంత్రుల అభినందన - జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలి**

**- మంత్రులు బండి సంజయ్, పొన్నం ప్రభాకర్**

**సూర్య కరీంనగర్**

భారతీయ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక యోగా అని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు శనివారం ఉదయం కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయంలో ఇటీవల రంగారెడ్డి జిల్లాలోని ఎస్ఎంపీ అంతర్జాతీయ పాఠశాలలో తెలంగాణ యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయిలో పథకాలు సాధించి జాతీయ స్థాయికి ఎంపికైన జిల్లా యోగా క్రీడాకారులను అభినందిస్తూ జాతీయస్థాయిలో కూడా పథకాలు సాధించాలని కోరినారు ప్రపంచానికి భవద్గీతను అందించిన భారతదేశం నేడు యోగాను విశ్వవ్యాప్తంగా అమలు చేయడం భారతదేశము యొక్క కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ యోగా సాధన వలన సార్వత్రిక శక్తి ఆధ్యాత్మిక జ్ఞానం కలుగుతుందని మరియు వ్యక్తి పరిపూర్ణతకు యోగా దోహదపడుతుందని అన్నారు కావున ప్రతి ఒక్కరూ యోగాలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. యోగాను ముందు తరాల వారికి అందించాలనే లక్ష్యంతో యోగా క్రీడాకారుల సంక్షేమాన్ని గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యోగాను స్పోర్ట్స్ కోటాలో చేర్చారని తెలంగాణ యోగా అసోసియేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. ఎంపికైన క్రీడాకారులు రాంచి లో ఈనెల 27 నుంచి 30 వరకు జరుగు జాతీయ స్థాయి యోగా పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విప్ ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు వి. అంజనీ కుమార్, జిల్లా యోగా అసోసి యేషన్ అధ్యక్షులు నాగిరెడ్డి సిద్ధారెడ్డి, ఉపాధ్య క్షులు కన్న కృష్ణ, కార్యదర్శి గుంటి రామకృష్ణ, కోశాధికారి పి. స్వరూప చారి, బండ రమణారెడ్డి యోగ కోచులు కిష్టయ్య, ఆనంద కిషోర్, ప్రవీణ్, వీణ పాల్గొన్నారు.



# హెూంగార్డ్‌ల పనితీరు ప్రశంసనీయం

**- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**



**సూర్య రాజన్న సిరిసిల్ల**

హెూంగార్డుల పనితీరు ప్రశంసనీయమని,విధి నిర్వహణలో హెూంగార్డుల త్యాగాలు మరువలేనివని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే పేర్కొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలోని పరేడ్ మైదానంలో శనివారం 63వ హెూంగార్డు రైసింగ్ డే వేడుకల సందర్భంగా హెూంగార్డ్ సిబ్బంది పరేడ్ నిర్వహించారు. ఈ పరేడ్ కి జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ముఖ్య అతిథిగా హాజరై గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డుల పనితీరు ప్రశంసనీయమని, హెూంగార్డులు పోలీస్ శాఖలో అంతర్గత భాగమని అన్నారు. పోలీసులతో పాటే నిరంతరం తమ సేవలను అందిస్తూ ప్రతి పోలీస్ స్టేషన్లో పోలీసు సిబ్బందితో పాటు విధులు నిర్వహిస్తున్నారని, క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. హెూమ్ గార్డ్స్ అధికారులు, సిబ్బంది ఎవరికైనా సమస్యలు ఉంటే నేరుగా తనని సంప్రదించవచ్చని, రాష్ట్ర పోలీస్ శాఖ సిబ్బంది కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని, డ్యూటీని బాధ్యతగా నిర్వహించే హెూంగార్డ్స్ క్రమశిక్షణ,సేవాస్ఫూర్తి పోలీస్ శాఖకు గర్వకారణం అన్నారు.విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన హెూంగార్డులకు ప్రశంస పత్రాలు, మెమోంటోస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్రచారి, సిఐలు కృష్ణ,మొగిలి, నాగేశ్వరరావు, రవి,ఆర్.ఐలు మధుకర్,యాదగిరి,రమేష్, ఎస్.ఐలు సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**- పాల్గొన్న మంత్రి పొన్నం, విప్ ఆది శ్రీనివాస్**



**సూర్య కరీంనగర్**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం కరీంనగర్ డిసిసి కార్యాలయంతో పాటు నగరంలోని కోర్ట్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వ హించడం జరిగింది.మొదట జిల్లా కాంగ్రెస్ ఎస్ సి సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమా నికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం హాజరై జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు ఎండి తాజుద్దీన్ శ్రావణ్ నాయక్ మడుపు మోహన్‌తో పాటు పలువురు నేతలతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించినారు. అనంతరం నగర కాంగ్రెస్ ఎస్ సి సెల్ అధ్యక్షులు లింగంపల్లి బాబు ఆధ్వర్యంలో కోర్టు చౌరస్తా అంబేద్కర్ విగ్ర హం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభా కర్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, డిసిసి అధ్యక్షులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణ, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ పార్లమెంట్ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావుతో పాటు పలువురు నేతలు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ప్రపంచ దేశాలు మన దేశాన్ని ఆదర్శంగా తీసుకునేలా మనం రూపొందించుకున్న రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి హక్కులు కల్పించి స్వాతంత్రానికి పూర్వం స్వతంత్ర అనంతరం ఉన్న పరిస్థితుల్లో కుల మత వర్గ విభేదాల వైశమ్యాలకు అంతిమ గీతం పాడేలా అందరికీ సమాన హక్కులు కల్పిస్తూ మనుషులంతా ఒక్కటే అని రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ చేసిన గొప్ప ఆలోచన విధానాలను సూర్యచంద్రులు ఉన్నంతవరకు గుర్తుంచుకోవాలని, నేడు ఈ దేశం లో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు రాజ్యాంగాన్ని మార్చాలని చేస్తున్న ఆలోచనలను ప్రతి పౌరుడు గమనించాలని, అంబేద్కర్ చూపిన మార్గాలను అన్వేషిస్తూ వారి ఆశయాల సాధన కోసం ముందు వెళ్తున్న కాంగ్రెస్ పార్టీని, ప్రజా పాలన ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని కోరుతున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమాలలో నాయకులు ఎండి తాజ్, మడుపు మోహన్, శ్రావణ్ నాయక్, కర్ర రాజశేఖర్, కలువల రాంచందర్ ,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,నిహాల్,బోనాల శ్రీనివాస్,షబానా, హనీఫ్, సలీముద్దీన్,దన్ను సింగ్, హసీనా, మహమ్మద్ చాంద్, మునిగంటి అనిల్ దండి, రవీందర్,మంద మహేష్,మాదాసు శ్రీనివాస్, మూల జైపాల్,కుంభాల రాజకుమార్, విక్టర్, బషీరుద్దీన్,పర్వత మల్లేశం, బత్తుల రాజకుమార్, కటకం కృష్ణ, తీట్ల ఈశ్వరి,శిల్ప,జ్యోతి రెడ్డి, సర్రిల్ల రతన్ రాజు,సుంకరి గణపతి, శ్రీరాముల రమేష్, జాఫర్, హైమద్,సర్వర్,అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు ఎన్నికల కోడ్ అమలు

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా లో గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో నిర్వహించనున్న నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంతవరకు జిల్లా అంతట ఎన్నికల ప్రవర్తన నియమావళి (MCC) అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. మొదటి దశ పోలింగ్‌తో పాటు రెండవ దశ పోలింగ్ పూర్తయిన తరువాత కూడా సంబంధిత గ్రామాలు, మండలాల్లో ఎన్నికల కోడ్ అమల్లోనే ఉంటుందని, మూడవ దశ ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత మాత్రమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి తొలగిపోతుందని తెలిపారు.అందువల్ల మొదటి, రెండవ దశలో ఎన్నికైన అభ్యర్థులు, ఇతరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించరాదని తెలిపారు. ఏకగ్రీవమైన గ్రామపంచాయతీలలో సైతం ఎన్నికల కోడ్ అమలులోనే ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం నిబంధనలు అతిక్రమించిన వారిపై ఎన్నికలకు దూరమయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు

## ధర్మారం మండలంలో మూడు సర్పంచ్ పదవులు ఏకగ్రీవం

**సూర్య ధర్మారం**







ధర్మారం మండలంలోని మూడు గ్రామాల సర్పంచ్ పదవులు ఏకగ్రీవం అయ్యాయి.శనివారం నామినేషన్ల ఉపసంహరనకు చివరిరోజు కావడంతో మండలంలోని నాయకంపల్లి తండాలో బీఆర్ఎస్ మద్దతుతో బరిలో దిగిన సైనేని రవికి పోటీగా ఎవరు లేనందున రవి ఏకగ్రీవంగా సర్పంచిగా ఎన్నికయ్యడు. అలాగే బంజేరుపల్లి గ్రామసర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ మద్దతుతో బరిలో దిగిన కల్లెం ఇందిర ఏకగ్రీవం అయ్యారు. బోట్లవనపర్తి గ్రామ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ మద్దతుతో బరిలో దిగిన సంగి రంజిత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమీషనర్

**సూర్య - పెద్దపల్లి రూరల్**




ఇటీవల నూతనంగా ప్రారంభించినటువంటి పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలలో ఎన్నికల సరళి గురించి నామినేషన్ కేంద్రాలు(క్లస్టర్ల) వద్ద బందోబస్తు గురించి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఎన్ని ఉన్నాయో ఎస్సై మల్లేశంను అడిగి తెలుసుకొని పలు సూచనలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. అదేవిధంగా రౌడీషీటర్ల వివరాలు తెలుసుకొని వారి కార్యకలాపాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. గ్రామ స్థాయిలో పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది తమతమ గ్రామాల్లో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని, రికార్డుల నిర్వహణ, సిబ్బంది క్రమశిక్షణ తో విధులు నిర్వహించాలని, విజబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, గ్రామాలలో పెట్రోలింగ్ నిర్వహించాలని, ప్రజల భద్రత శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు వ్యవస్థ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

# భారీగా పెరిగిన నామినేషన్లు

## - వీణవంకలో 235, హుజురాబాద్‌లో 149

**సూర్య, హుజురాబాద్**

గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల పదవుల కోసం జరుగుతున్న ఎన్నికల్లో మూడో విడతలో నామినేషన్ల గడువు శుక్రవారంతో ముగియడంతో హుజురాబాద్ డివిజన్‌లోని 5 మండలాల్లో భారీగా అభ్యర్థులు నామినేషన్లు వేశారు. హుజురాబాద్ డివిజన్ లో ఐదు మండలాలు ఉండగా హుజురాబాద్ (20), జమ్మికుంట (20), ఇల్లందకుంట (18), వెన్నంపల్లి సైదాపూర్ (27), వీణవంక (26) మండలాల్లో మొత్తం 111 సర్పంచ్ స్థానాలకు గాను చివరి రోజున 912 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. కాగా హుజురాబాద్ మండలంలో 149 మంది అభ్యర్థులు సర్పంచ్ పదవి కోసం నామినేషన్ దాఖలు చేయగా, వీణవంక మండలంలో 225 మంది నామినేషన్లు దాఖలు చేశారు. ఐదు మండలాల్లో కలిపి ఒక 1034 వార్డులు ఉండగా మొత్తం వార్డు సభ్యుల పదవుల కోసం 2941 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. చివరి రోజు మంచి రోజు కావడంతో అన్ని మండలాల్లో సర్పంచ్, వార్డు సభ్యుల పదవుల కోసం నామినేషన్లు వేయడానికి అభ్యర్థులు భారీ సంఖ్యలో తమ నామినేషన్లను వేశారు. ఐదు గంటల సమయంలో నామినేషన్ల గడువు ముగియగా అప్పటి వరకే నామినేషన్ వేయడానికి




వచ్చిన అభ్యర్థులకు అధికారులు టోకెన్లు ఇచ్చి రాత్రి 9 గంటల వరకు వారి నామినేషన్లను ఆన్ లైన్ లో చేశారు. కాగా ఈ సమయంలో సర్వర్ మొరాయించడంతో అభ్యర్థుల నామినేషన్లు అప్ లోడ్ చేయడానికి అధికారులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. దీంతో రాత్రి 9 గంటల వరకు కూడా నామినేషన్లను పలు మండలాల్లో అప్ లోడ్ చేస్తూనే ఉన్నారు. హుజురాబాద్ మండలంలో సర్పంచ్ పదవి కోసం సింగాపూర్ లో అత్యధికంగా 13 మంది, పెద్ద పాపయ్యపల్లి, శాలపల్లి - ఇందిరానగర్ లో 11 మంది, కనుకులగిద్ద గ్రామంలో నలుగురు మాత్రమే నామినేషన్లు వేశారు. జమ్మికుంట మండలంలో వావిలాలలో అత్యధికంగా 17 మంది, కోరపల్లి, మడిపల్లి లలో 14 మంది, శంభునిపల్లి గ్రామంలో 3 మాత్రమే నామినేషన్లు వేశారు. వీణవంక మండలంలో కోర్కల్ లో 20 మంది, మామిడాల పల్లిలో 18 మంది, లస్మక్కపల్లెలో 3 నామినేషన్ వేశారు. ఇల్లందకుంట మండలంలో పాతర్లపల్లి, రాచపల్లి గ్రామాల్లో అత్యధికంగా 15 మంది, గడ్డివానిపల్లి, వాగొడ్డు రామన్నపల్లిలో ఐదుగురు నామినేషన్ వేశారు. సైదాపూర్ మండలంలో అత్యధికంగా ఎలబోతారం గ్రామంలో 18 మంది, వెన్నంపల్లిలో 15, సోమారం, గుజ్జులపల్లి, నల్లాని రామయ్య పల్లి లో నలుగురు నామినేషన్లు దాఖలు చేశారు. కాగా నామినేషన్ల ఉపసంహరణకు తొమ్మిదో తేది వరకు గడువు ఉండడంతో నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు ఇతరులను ఉపసంహరించుకోవడానికి మంతనాలను మొదలుపెట్టారు. వివిధ రకాలుగా నామినేషన్లు దాఖలు చేసిన వారిపై ఒత్తిడి పెంచుతున్నారు. గెలుపు పై నమ్మకం ఉన్న అభ్యర్థులు తమ ప్రయత్నాలను తీవ్రతరం చేశారు. తాము చెప్పినా వినకపోతే ఇతరులతో కానీ ఆ పార్టీ ముఖ్యులతో గాని సదరు అభ్యర్థులకు మాట చెప్పిస్తున్నారు. కాగా నామినేషన్లు దాఖలు చేసిన కొంత మంది అభ్యర్థులు గెలుపు గుర్రాలుగా భావిస్తున్న వారు చెప్పే విషయాలను విని తమ నామినేషన్లను సంహరించుకోవడానికి ముందుకు వస్తున్నారు. ఏది ఏమైనా 9వ తేది వరకు మొత్తం 912 మంది అభ్యర్థుల్లో ఎంత మంది పోటీలో ఉంటారు... ఎంత మంది ఉపసంహరించుకుం టారో తెలియాల్సి ఉంది.

# ఈశ్వరాచారికి రూ. కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి...

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

బీసీ రిజర్వేషన్ల కోసం హైదరాబాద్లో ఆత్మాహుతి చేసుకున్న ఈశ్వరాచారి కుటుంబానికి ప్రభుత్వం రూ. 1కోటి ఎక్స్ గ్రేషియా చెల్లించాలని బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా చైర్పర్సన్ దాసరి ఉషా డిమాండ్ చేశారు. శనివారం పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ కోయ శ్రీహర్షను కలిసి బీసీల పట్ల జరుగుతున్న సామాజిక దాడులను వెంటనే నిలిపివేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఇటీవల నల్గొండ జిల్లా కేంద్రంలో జనరల్ స్థానంలో పోటీకి నామినేషన్ వేసిన బీసీ అభ్యర్థి భర్త పట్ల జరిగిన అనాగరిక సంఘటన సభ్య సమాజానికి సిగ్గుచేటు అన్నారు. అంతే కాకుండా బీసీ



రిజర్వేషన్లను కోరుతూ ఈశ్వరాచారి ఆత్మబలిదానం తీవ్రంగా కలచి వేసిందన్నారు. ఇది ముమ్మాటికి ఆత్మహత్య కాదు.. ప్రభుత్వం చేసిన హత్యేనని ఆమె ఆరోపించారు. ప్రభుత్వం ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ ఈశ్వరాచారి కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియాతో పాటుగా వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు. వారి పిల్లలకు పీజీ వరకూ ప్రభుత్వ ఖర్చులతో విద్యాభ్యాసం చేయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్ల పేరిట కల్లబొల్లి కబుర్లు చెబుతూ కాలం వెళ్లదీస్తున్నారని మండిపడ్డారు. బీసీ బిడ్డలు ప్రాణాలను తీసుకొని బొందలో పడటం కాదని, ఆ పార్టీలనే బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. బీసీలను సంఘటితం చేస్తూ ఒక్కతాటిపైకి తీసుకువచ్చి బీసీ రిజర్వేషన్లు సాధిస్తామని పేర్కొన్నారు. ఇందుకు గాను బీసీ బిడ్డలు ఇంటికొకరు ఉద్యమ బాట పట్టాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ వైస్ చైర్మన్ కొండి సతీష్, జిల్లా కన్వీనర్లు సలేంద్ర కొమురయ్య, సిరవేని స్వప్న, మిట్టపల్లి శ్రీనివాస్, కలవేని రవి, విశ్వకర్మ జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు కొవ్వొత్తులతో నివాళి

**సూర్య, హుజురాబాద్**



రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా శనివారం రాత్రి హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రజాసంఘాల నాయకులు కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ దేశానికి, బడుగు, బలహీన వర్గాలకు చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వేల్పుల రత్నం, డాక్టర్ టి. శేఖర్, తునికి సమ్మయ్య, మేకల రవీందర్, గడిపే రాజు, పసుల స్వామి, రామ్ రాజేశ్వర్, కెఆర్ భిక్షపతి, ఈ. చంద్రశేఖర్, ప్రభాకర్, సహదేవ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాపేటలో మద్యం పట్టివేత

**సూర్య, కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని మల్కపేటలో అక్రమంగా మద్యం తరలిస్తుండగా ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. మల్కపేట గ్రామానికి చెందిన బొర్ర దినేశ్ కారులో శుక్రవారం మధ్యాన్నం తరలిస్తుండగా కరీంనగర్ ఎక్సైజ్ ఎన్ ఫోర్స్మెంట్ ఎస్సై మజీద్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి పట్టుకున్నారు. సుమారు రూ.30 వేల విలువగల మద్యాన్ని పట్టుకొని స్వాధీనం చేసుకొని తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో మద్యం తరలించడంపై పూర్తి విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పలు పాఠశాలలకు ఉపాధ్యాయుల సర్దుబాటు

**సూర్య, హుజురాబాద్.**

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన చోట్ల ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల్లో వివిధ పాఠశాలల్లో అదనంగా ఉన్న ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తూ శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి మొండయ్య ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో మొత్తం 40 మందిని సర్దుబాటు చేస్తూ ఉత్తర్వులు ఇవ్వగా, ఇందులో హుజురాబాద్ మండలం సింగాపూర్ లో పనిచేస్తున్న ఉమాదేవి ని హుజురాబాద్ లోని పిఎస్ కు, సింగాపూర్లో పనిచేస్తున్న శాంతిలతను సిర్సపల్లి ఎస్సీ కాలనీకి, పెద్ద పాపయ్య పల్లిలో పనిచేస్తున్న జి శ్రీదేవిని కాట్రపల్లి కి, చెల్పూర్ లో పనిచేస్తున్న ఎన్ విజయలక్ష్మిని సైదాపూర్ మండలం అమ్మనగుర్తికి, రంగాపూర్ లో పనిచేస్తున్న జి గోపాల్ రెడ్డి ని రాంపూర్ కు, హుజురాబాద్ హైస్కూల్లో పనిచేస్తున్న ఈ చంటిని సైదాపూర్ మండలం వెంకేపల్లి కు సర్దుబాటు చేశారు. కాగా హుజురాబాద్ మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పవన్ కుమార్, తిరుపతి, సురేందర్ లను జిల్లా ఇన్స్పెక్షన్ టీంకు సర్దుబాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## కాకతీయలో మాక్ ఎలక్షన్స్

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని న్యూ కాకతీయ మోడల్ స్కూల్‌లో శనివారం మాక్ ఎలక్షన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఎన్నికల పట్ల అవగాహన కల్పించే ఉద్దేశంతో వీటిని నిర్వహించినట్లు కరస్పాండెంట్ బద్దుల రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలే ఓటర్లుగా భావించి నిజమైన ఎన్నికలు ఏ విధంగా జరుగుతాయో పాఠశాలలో అదే పద్ధతిలో నిర్వహించారు. పలువురు పిల్లలు అభ్యర్థులుగా నామినేషన్ వేయడం, వాటిని రిటర్నింగ్ అధికారి తీసుకోవడం, అనంతరం ఎన్నికలు నిర్వహించగా పిల్లలు ఈ సందర్భంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం వాటిని లెక్కింపు చేసి ఫలితాలను ప్రకటించారు. అత్యధిక ఓట్లు వచ్చిన అభ్యర్థిని విజేతగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు తౌటం గోపాల్, మాసాడి వెంగళరావు, ఉపాధ్యాయులు రమేష్, శ్రీనివాస్, ఆశ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టులో పోటెత్తిన భక్తుల రద్దీ

**సూర్య, మల్యాల**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీఆంజనేయ స్వామి ఆలయ పరిసరాలన్నీ భక్తులతో రద్దీగా మారాయి శనివారం తెల్లవారుజామున నుండి భక్తులు క్యూ లైన్‌లో గంటల తరబడి వేచుండి అనంతరం స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు కొండగట్టులో భారీగా వాహనాలు రావడంతో పై జంక్షన్ వద్ద ట్రాఫిక్ జామ్ కావడంతో ఏఎస్సై చిలుక శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు టాఫిక్ క్లియర్ చేశారు.

## ఎన్నికల పోలింగ్ స్టేషన్లో సందర్శించిన స్టేట్ అబ్జర్వర్

**సూర్య గంగాధర**



స్టే గంగాధర మండలంలోని కురిక్యాల,గంగాధర ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్‌లను ఎలక్షన్ అబ్జర్వర్ వెంకటేశ్వర్లు శనివారం సందర్శించారు. తగు సూచనలు జారీ చేశారు. పోలింగ్ స్టేషన్‌లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలనీ ఎంపీడీవో దమ్మని రాముకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ప్రత్యూష,గౌరీ రమేష్ ఎన్టీఆర్ ప్రత్యూష గౌరీ రమేష్ జ్యోతి, తది తరులు పాల్గొన్నారు.

## రెండు రోజులు మిషన్ భగీరథ నీరు బంద్

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలోని చల్లూరు గుట్ట పైన నిర్మించిన మిషన్ భగీరథ నీటి ట్యాంక్ ద్వారా మండలంలో పలు గ్రామాలకు సరఫరా జరిగే ప్రధాన పైప్ లైన్ లీకేజీ అయినందున రెండు రోజులు మరమ్మతులు జరుగునున్నందున నీటి సరఫరా నిలిపి వేయబడుతుందని హుజురాబాద్ డిఈ శనివారం తెలిపారు. అందుకని మండల ప్రజలు స్థానిక మంచి నీటిని వాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## రూ.1.56 లక్షల నగదు సీజ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా డబ్బులను తీసుకొచ్చిన వ్యక్తి నుంచి రామగిరి పోలీసులు నగదును స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై తాడవేని శ్రీనివాస్ తెలిపిన వివరాల మేరకు వాహనాల తనిఖీలో భాగంగా లద్నాపూర్ శివారు వద్ద రూ.1,56,910/- మంథనికి చెందిన మూడి మాడుగుల సురేందర్ తీసుకొస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద డబ్బులకు సంబంధించి సరైనా బిల్లులు లేనందున మొత్తం డబ్బు సీజ్ చేసి ఫ్లయింగ్ స్క్వాడ్ ఇంచార్జీ అరవింద్ లకు అప్పగించారు.

# అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి ఘటించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని**

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహేబ్ భీంరావు రాంజీ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఇక్కడికి మున్సిపల్ టీ జంక్షన్ వద్దగల అంబేద్కర్ విగ్రహానికి రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పూలమాలవేసి నివాళి ఘటించారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బడుగుబలహీన వర్గాలకు ఎంతో మేలు చేయడంతో పాటు రిజర్వేషన్లను కల్పించిన ఘనత ఆ మహనీయులకే దక్కుతుందని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇవ్వడం జరిగిందని, ఎస్సీ వర్గీకరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం ఆమోదింపజేయడం జరిగిందని, 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు కొరకై పోరాటం చేయడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లోనే రాజ్యాంగ ఫలాలు అన్ని



వర్గాల ప్రజలకు అందజేయడం జరుగుతుందని, ఓట్లేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, రామగుండం నియోజకవర్గం లోని కార్మిక, కర్షక, విద్యార్థి, నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారానికై నిరంతరం శ్రమించడం జరుగుతుందని వివరించారు. ఇందులో భాగంగా 1ఐ800 మెగావాట్ల విద్యుత్ కేంద్రం ఏర్పాటుకు కాబినెట్ ఆమోదం తెలిపింది, అతి త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని చెప్పారు. అదేవిధంగా ఎన్టీపీసీ కి సంబంధించి 3ఐ800 మెగావాట్ల విద్యుత్ కేంద్రం పనులు కూడా అతి త్వరలోనే మొదలవడంతో, ఇక్కడున్న స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడటంతో పాటు భారతదేశానికి అవసరమైన విద్యుత్తులో 25 శాతం వరకు రామగుండంలోనే ఉత్పత్తి అవుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని అన్నారు. ప్రస్తుతం రామగుండం నియోజకవర్గం నవ నిర్మాణం జరుగుతున్నది, ఇందుకు ప్రజల సహకారం అవసరమని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాల్వ లింగస్వామి, మాదరబోయిన రవి కుమార్, బొంతల రాజేష్, మహంకాళి స్వామి,తిప్పారపు శ్రీనివాస్, ఎండీ.ముస్తఫా, గట్ల రమేష్, పాతపల్లి ఎల్లయ్య, నెలికంటి రాము, కొప్పుల శంకర్, పంజా శ్రీనివాస్, మడిపెల్లి మల్లేష్, ధూళికట్ట సతీష్,నాజీమ్, కుందూరు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళులు

**సూర్య సిరిసిల్ల టౌన్**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకల్ని సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.వారి విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అంతరాలు లేని భారతీయ సమాజం కోసం పరితపించి,భారత రాజ్యాంగాన్ని రచించిన బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన రచించిన రాజ్యాంగాన్ని తూచా తప్పకుండా పాటిస్తామంటూ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర్య దేవరాజు,సెస్ డైరెక్టర్ కొట్టేపెల్లి సుధాకర్, బోప్ప దేవయ్య,రాగుల జగన్,సంగీతం శ్రీనాథ్, బూర యాదగిరి,అన్నల్దాస్ భాను తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాసంగా ఉత్సాహంగా "కృష్ణవేణి" పాఠశాలలో ఫుడ్ ఫెస్ట్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్, బేగంపేట లోని సాయి ప్రగతి విద్యానికేతన్ లో ప్రీ-ప్రైమరీ విద్యార్థిని, విద్యార్థులచే ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించడం జరిగింది. సుమారు 500 మంది విద్యార్థులు వివిధ రకాలైన తిను బండారాలు, స్వీట్స్, తెలంగాణ పిండి వంటలు, చికెన్ బిర్యాని, వెజ్ బిర్యానీలు తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా తల్లిదండ్రుల నుంచి మంచి ఆదరణ లభించింది. సుమారు 400 మంది తల్లిదండ్రులు ఈ కార్యక్రమంనకు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రీ-ప్రైమరీ విద్యార్థుల డ్యాన్సులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ప్రతి పేరెంట్‌కి పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ బర్ల శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కు న్యాయవాదుల నివాళి

**సూర్య, వేములవాడ**



వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి న్యాయ వాదులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, పొత్తూరు అనిల్ కుమార్,పిట్టల మనోహర్, కటకం జనార్ధన్, గుజ్జే మనోహర్, నాగుల సంపత్ కుమార్, బొజ్జ మహేందర్ బీమా మహేష్ బాబు, ఒద్యారం వేణు,పొత్తూరు మల్లేశం తదితరులున్నారు.

## బిసి డిక్లరేషన్‌ను తుంగలో తొక్కిన ప్రభుత్వం

**- కంచర్ల రవి గౌడ్**

**సూర్య సిరిసిల్ల టౌన్**




రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం చేస్తున్న అన్యాయంపై సిరిసిల్ల తెలంగాణ భవన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కంచర్ల రవి గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.బీసీ బిడ్డ సాయి ఈశ్వర చారి ఆత్మహత్యకు రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పేరిట ప్రభుత్వం బిసి వర్గాలను మోసం చేసిందని అన్యాయానికి నిరసనగా సాయి ఈశ్వర చారి ఆత్మహత్యకు పాల్పడ్డాడని, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన హామీలు మాయమాటలేనని విమర్శించారు.బీసీలకు ఎన్నికల ముందుకి 42% రిజర్వేషన్ ఇస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక కేవలం 17%కి కుదించడంతో బీసీ వర్గాలకు వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు.సాయి ఈశ్వర చారి ఆత్మహత్యపై రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాల్సిందేనని రవి గౌడ్ డిమాండ్ చేశారు.బీసీ బిడ్డ ఆత్మబలిదానానికి కారణమైన ఈ ప్రభుత్వాన్ని బీసీ సమాజం ఎప్పటికీ క్షమించబోదని,తక్షణమే ప్రభుత్వం సాయి ఈశ్వర చారి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు వడ్లురి వేణు,అరెల్లి వినయ్,ద్యావనాపెల్లి సందీప్,అలుగునురి వినాయక్, శ్రీకాంత్, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

**సూర్య కోనరావుపేట**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని అంబేద్కర్ సంఘం నాయకులు అన్నారు.శనివారం కొనరావుపేట మండల కేంద్రంలో నవ భారత నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నవభారత నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భౌతికంగా మరణించి 69 సంవత్సరాలు అవుతున్నప్పటికీ భారత రాజ్యాంగం ద్వారా జీవించే ఉన్నాడని, దేశ ప్రజలకు సమానమైన హక్కులు కల్పించడం కోసం తన కుటుంబాన్ని సైతం త్యాగం చేసిన మహోన్నతమైన వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. నేటి సమాజం అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని మహనీయుల ఆశయ సాధనకు ముందుకు రావాలని ఈసందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు మాందాల లింబయ్య ప్రభాకర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి గొట్టే రుక్మిణి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు యాస శ్రీనివాస్,మాల మహానాడు మండల అధ్యక్షులు మాందాల శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు బత్తుల దీపక్, యాస ప్రశాంత్. బండి ప్రభాకర్ నాయకులు కాశీరాం. శివతేజ రావు. మోత్కు రవి. రాస రవీందర్ రెడ్డి అంబేద్కర్ సంఘ సభ్యులు, యూత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సిబ్బందికి ఎన్నికల ప్రక్రియపై శిక్షణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి సింగరేణి కమ్యూనిటీ హాల్ నందు ప్రిసైడింగ్ ఆఫీసర్స్ ఎన్నికల సిబ్బందికి టిఓటిలతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. టిఓటి పురుషోత్తం,నరేష్‌లు సిబ్బందికి ఎన్నికల ప్రక్రియపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శైలజ రాణి, ఎంఈఓ కొమురయ్య, సూపరిండెంట్ ఉమేష్‌లు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే

**- జగిత్యాల ఆర్డీవో మధుసూదన్**

**సూర్య జగిత్యాల అర్బన్**



వయోవృద్ధులైన తల్లిదండ్రులను పోషించాల్సిన భాధ్యత పిల్లలదేనని విస్మరిస్తే జైలు శిక్ష జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జగిత్యాల ఆర్డీవో, వయో వృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ పి. మధుసూదన్ హెచ్చరించారు. శనివారం ఆర్డీవో ఛాంబర్లో వృద్ధుల నిరాధరణ కేసులను విచారించారు. జగిత్యాల రూరల్ మండలం గుల్లపేట గ్రామానికి చెందిన గుర్రాల రాజవ్వ, గొల్లపల్లి మండలం మల్లన్నపేట్ కు చెందిన శేకుట గంగన్న, రాయికల్ మండలం అల్లీపూర్ కు చెందిన దాసరి లక్ష్మిబాయి, కొడిమ్యాల మండలం పూడూర్‌కు చెందిన బేతేల్లి వసంతల కొడుకులు, కోడళ్ళు, కూతుర్లను ఆర్డీవో విచారించారు. వయో వృద్ధుల తరపున సీని యర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ తన వాదనలు విని పించారు. ఈ విచారణల్లో ఏ.వో. రవికాంత్, సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, కౌన్సిలింగ్ అధికారులు పి. హన్మంత్ రెడ్డి, వెల్ ముల ప్రకాష్ రావు, ఎఫ్.ఆర్.వో. కొండయ్య, సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ కృష్ణార్చన తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవం అయిన వార్డ్ మెంబర్‌ని శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా 14వ వార్డ్ మెంబర్‌గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జక్కుల రవియాదవ్ ఏకగ్రీవం అవడంతో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రజల అవసరాలపై అవగాహనతో వారికి సౌకర్యలు కల్పించే అవకాశాన్ని సరియైన విధంగా సమర్ధవంతంగా నిర్వహించాలని అలాగే తన సహకారం ఎప్పటికి ఉంటుందని తెలియజేశారు. జక్కుల రవియాదవ్ మాట్లాడుతు ఏకగ్రీవనికి సహకారాన్ని అందించిన వార్డ్ సభ్యులకు కొడిమ్యాల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వార్డ్ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## నర్సింగపూర్ చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ చేసిన సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి

**సూర్య బోయినపల్లి**



గ్రామపంచాయతి ఎన్నికల సందర్భంగా బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సింగపూర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి ఆకస్మిక తనిఖీ చేసి వాహన తనిఖీలు చేసి నమోదు చేసిన రిజిస్టర్‌ను పరిశీలించడంతో పాటు, ప్రత్య క్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహారించందంతో పాటు,వాహనాలను క్షుణ్ణముగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు.ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై ఎన్ని కల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# సింగరేణిలో కారుణ్య నియామకాలు రద్దుకు కుట్ర

**- అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులను వెంటనే అన్ఫిట్ చేయాలి**
**- టిజిబికెఎస్ గౌరవ అధ్యక్షులు, మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్**

**సూర్య-గోదావరిఖని**

సింగరేణి కాలరీస్ లో కారుణ్య నియామకాలు రద్దుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని, గడిచిన రెండేళ్లలో కారుణ్య నియామకాలు జరగకపోవడంలో ఆంతర్యం ఏమిటని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిజిబికెఎస్) గౌరవ అధ్యక్షులు, మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రశ్నించారు. ఈ మేరకు శనివారం రామగుండం ఏరియా-1 జిఎం కార్యాలయం ఎదుట సింగరేణి మెడికల్ బోర్డు తీరుపై జరిగిన ఒకరోజు నిరసన దీక్ష లో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణి ఉన్నతాధికారులు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పెద్దల కనుసన్నల్లో పనిచేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక జరిగిన ఆరు మెడికల్ బోర్డులు కేవలం నామమాత్రంగా జరిగాయని వీటితో కార్మికులకు జరిగిన లాభం ఏమీ లేదని అన్నారు. కొంతమంది కార్మికులు నడువలేని స్థితిలో, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారని, సొంతంగా వారి పనులు కూడా వారు చేసుకునే స్థితిలో లేని కార్మికుల విషయంలో కూడా యాజమాన్యం కఠినంగా వ్యవహరించడం పట్ల కొప్పుల ఈశ్వర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో, కేసీఆర్ పదేండ్ల పాలనలో



అడగకుండానే సింగరేణి కార్మికులకు హక్కులను కల్పించి గౌరవించారని, కానీ కాంగ్రెస్ సర్కార్ అన్యాయం చేస్తుందని ధ్వజమెత్తారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గుర్తింపు కార్మిక సంఘంగా ఉన్నప్పుడు 80 శాతం సింగరేణి కార్మిక వర్గానికి కారుణ్య నియామకం కింద ఇన్వాల్యుడేషన్ చేయడం జరిగిందని, మెడికల్ బోర్డుకు వెళ్లే కార్మికులను వెంటనే అన్ఫిట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.గుండె జబ్బులు, పెరాలసిస్, మూత్రపిండ వ్యాధులు లాంటి దీర్ఘకాల వ్యాధులతో 15 నెలల పైబడి అన్ ఫిట్ లో ఉన్న కార్మికులను నవంబర్ నెలలో 123 మందిని బోర్డుకు పిలిచి 23 మందిని మాత్రమే అన్ ఫిట్ చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. తీవ్రమైన దీర్ఘకాలిక వ్యాధులతో నడవలేని స్థితిలో, కదలలేని స్థితిలో ఉన్నకార్మికులను ఫిట్ చేయడం, ఫిట్ ఫర్ సర్వేస్ ఇవ్వడం అన్యాయం అని అన్నారు. టిజిబికెఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి మాట్లాడుతూ సింగరేణి లో మెడికల్ బోర్డును పునరుద్ధరించాలి, నెలకు 2 బోర్డులను నిర్వహించి అనారోగ్యంతో ఉన్న కార్మికులందరిని అన్ ఫిట్ చేయాలని డిమాండ్ చేశారు. జులై, నవంబర్ నెలలో నిర్వహించిన బోర్డు లలో అనారోగ్యంతో ఉండి డ్యూటీలు చేయలేని పరిస్థితిలో ఉన్న కార్మికులకు రీ-మెడికల్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, పుట్ట మధుకర్, నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి, కౌశిక్ హరి, సురేందర్ రెడ్డి, కాపు కృష్ణ, మాదాసు రాంమూర్తి, నూనె కొమురయ్య, పర్లపెల్లి రవి, వడ్డెపల్లి శంకర్, నాగెల్లి సాంబయ్య, బడికెల సంపత్, మేడిపల్లి సంపత్, బండి రమేష్, ఐలి శ్రీనివాస్, నాగెల్లి శంకర్, చెల్పూరి సతీష్, మంగి లాల్, సంపత్ రెడ్డి, జాహిద్ పాష, ప్రభాకర్ రెడ్డి పోలాడి శ్రీనివాస్ రావు,ఐ. సత్యం, అబ్బు శ్రీనివాస్ రెడ్డి చల్ల రవిందర్, అన్వేష్ రెడ్డి, పొగాకు రమేష్, బొడ్డు రమేష్ తోపాటు పెద్ద ఎత్తున టిబీజీకెఎస్ శ్రేణులు, కార్మికులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు

**- వేములవాడ రూరల్ ఎస్ఐ వెంకట్రాజం**

**సూర్య, వేములవాడ**

గ్రామపంచాయితీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు శాంతి యుత వాతావరణంలో ఓటు హక్కుని వినియోగించు కోవాలని వేములవాడ రూరల్ ఎస్ఐ వేములవాడ రూరల్ ఎస్ఐ వెంకట్రాజం అన్నారు. మండలంలోని 17 గ్రామాలలో తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకట్రాజం మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి విభేదాలు సృష్టించవద్దని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకవద్దని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు ప్రతి ఓటరు నియమావళిని తప్పక పాటించాలని సూచించారు. ముఖ్యంగా పాటించవలసిన నిబంధనలు, ఉల్లంఘిస్తే ఎదురయ్యే పరిణామాలను ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల పేరుతో గ్రామాల్లో వర్గాలు లేదా విభేదాలు సృష్టించడం పూర్తిగా చట్ట విరుద్ధం అన్నారు. సామరస్య వాతావరణాన్ని కాపాడాలని, ఓటర్లు మద్యం, నగదు, ఉచితాల పంపిణీ లాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఉండాలని కోరారు.




ఇటువంటి పంపిణీకి పాల్పడే వారిపై, ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో ఎవరైనా ఎన్నికల సందర్భంలో విద్వేష పూరిత పోస్టులు లేదా అభ్యంతరకర కంటెంట్ను షేర్ చేస్తే, వారి పై వెంటనే కేసులు నమోదు చేసి చట్టప రమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.నిష్పక్షపాతంగా, భయం లేకుండా ఓటు హక్కును వినియోగించు కోవాలని ఎస్ఐ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల నియమావళి పటిష్టంగా అమలయ్యేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అనవసరంగా కేసులు చేసుకొని భవిష్యత్తులో ఇబ్బంది పడకూడదని సూచించారు.

# సింగరేణి సంస్థలో మెడికల్ బోర్డు పునరుద్ధరించాలి

**- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో మెడికల్ బోర్డు పునరుద్ధరించాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు. గోదావరిఖని లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో మెడికల్ బోర్డు పునరుద్ధరణకై నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, అదే విధంగా సింగరేణిలో ఉన్న గుర్తింపు సంఘం ఏఐటియుసి, ప్రభుత్వ సంఘం ఐఎన్టియుసి,సింగరేణి యాజమాన్యం కలిసి ఈ కార్పొరేట్ మెడికల్ బోర్డును రద్దు చేసే విధంగా పరిస్థితులు కనబడుతున్నాయని అన్నారు. దీనిలో భాగంగానే దాదాపు సుమారు 9 నెలల్లో రెండు మెడికల్ అడ్వైజరీ బోర్డులు ఏర్పాటు చేసి జూలై బోర్డులో హైయర్ రిఫరెన్స్, అన్ ఫిట్ లో ఉన్న 55 మందిలో నలుగురిని,నవంబర్ బోర్డులో 129 మందిలో 23 మందిని అన్ ఫిట్ చేయడం జరిగిందన్నారు. మిగతా వారందరిని ఫిట్



చేయడం జరిగిందని, ఈ మెడికల్ బోర్డులో అటెండ్ అయిన వారందరూ స్వతహాగా నడవలేని వారు, బైపాస్ సర్జరీ అయిన వారు, పక్షవాతంతో బాధపడుతున్న వారు చాలామంది సంవత్సరం రెండు సంవత్సరాల నుంచి అన్ ఫిట్ లో ఉన్న వారు ఈ విధంగా చూస్తే మెడికల్ బోర్డును ఎత్తేసే విధంగా కనబడుతుందన్నారు. కాబట్టి కార్మికుల కష్టాన్ని గుర్తించి అసలు పని చేయలేని వారిని ఫిట్ చేయడం అనేది యాజమాన్యం మొండివైఖరిగా కనపడతున్నదన్నారు.ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ యూనియన్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, రామగుండం మాజీ శాసనసభ్యులు, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కోరుకంటి చందర్, మంథని మాజీ శాసనసభ్యులు పుట్ట మధుకర్, టిఆర్ఎస్ నాయకులు కౌశిక హరి, గోపు ఐలయ్య యాదవ్, వ్యాళ్ల హరీష్ రెడ్డి, టీబీజీకేఎస్ యూనియన్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, జనరల్ సెక్రటరీ సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి లతో పాటు కేంద్ర ఉపాధ్యక్షులు, సింగరేణి అన్ని ఏరియాల ఉపాధ్యక్షులు, సెంట్రల్ కమిటీ మెంబర్స్, ఆర్జీ-3 నుండి ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య, డిప్యూటీ జనరల్ సెక్రటరీ పింగిలి సంపత్ రెడ్డి, సెంట్రల్ నాయకులు పాశం శ్రీనివాస్ రెడ్డి, ఫిట్ సెక్రటరీలు గిటుకు శ్రీనివాస్, వివి గౌడ్, చిప్ప సురేష్, పూర్ణాకర్, సైన్ల సత్యనారాయణ, మహిపాల్ రెడ్డి, దేవ శ్రీనివాస్, గండి శ్రీనివాస్, వర్ల సుధాకర్, చందు, సతీష్, జైపాల్ రెడ్డి, సూర్యచందర్ రెడ్డి, వెంకటేష్, మహేష్, సుద్దాల తిరుపతి, కుమ్మరి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు కాంగ్రెస్ శ్రేణుల నివాళి

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు చిలుక రమేష్ కూరగాయల కొమరయ్య, బింగి మహేష్, పులి రాంబాబు, తోట రాజు వస్తాది కృష్ణ, అబ్దుల్ రజాక్, ముంజ ఉపేందర్, ముప్పిడి శ్రీధర్, నాగుల రాము, వలి, కోయల్ కార్ మస్తాన్, కొండా శేఖర్, బాబున్, అంబాటి చందు, మర్రిపల్లి రాజు, అమీల తదితరులు ఉన్నారు.

## జాతీయస్థాయి కరాటే పోటీల్లో వేద వ్యాస పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**- విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



జాతీయస్థాయి కరాటే పోటీల్లో వేద వ్యాస పాఠశాల విద్యార్థుల ప్రతిభ కనబరిచారు.నవంబర్ 27 నుండి డిసెంబర్ 1 వరకు ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నంలో నిర్వహించిన 28వ ఒకినావా మార్షల్ ఆర్ట్స్ జాతీయ ఛాంపియన్షిప్ లో తెలంగాణ నుండి పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వేదవ్యాస హై స్కూల్ విద్యార్థులు 17 మంది కటా మరియు స్పారింగ్ లో పాల్గొనగ అండర్ నైన్ ఇయర్స్ బాలికల విభాగంలో విహుత్న గోల్డ్ మెడల్ సాధించారు. రిత్విక,ధనస్విని,సాత్వికలు సిల్వర్ మెడల్,అనీహశ్రీ,శివాన్విత,మౌనవిక లు బ్రాంజ్ మెడల్స్ సాధించారు.అలాగే బాలుర అండర్ నైన్ ఇయర్స్ స్పారింగ్ లో మోక్షిత్ గోల్డ్ మెడల్ సాధించగా హిమాన్షు సిల్వర్ మెడల్,అశుతోష్ రామ్, రియాన్ష్,అఖిల్ ప్రీతం,హన్షిత్ బ్రాంజ్ మెడల్ సాధించారు.అండర్ 17 ఇయర్స్ స్పారింగ్ విభాగంలో నిహారిక గోల్డ్ మెడల్ సాధించగా శరణ్య సిల్వర్ మెడల్,అండర్ 19 ఇయర్స్ బాలికల విభాగంలో చందన సిల్వర్ మెడల్ సాధించగా అండర్ 14 బాలుర విభాగంలో చరణ్ తేజ్ బ్రాంజ్ మెడల్ సాధించారు.వీరిని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష వారి చాంబర్లో అభినందించారు.విద్యార్థి దశలో కరాటే శిక్షణ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో చీఫ్ ఇన్స్ట్రక్టర్ కలువల రమేష్,పాఠశాల కరస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్,డైరెక్టర్ దివాకర్ మరియు జూపాక సౌమ్య,ప్రిన్సిపల్ సదయ్య,గ్రాండ్ మాస్టర్ మొండయ్య,డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ సంపత్ కుమార్‌లు పాల్గొన్నారు.

## జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**

జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య



ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఏ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పించడం జరిగింది.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, గొప్ప పండితులుగా, సామాజిక సంస్కర్తగా చేసిన సేవలు, ముఖ్యంగా అణగారిన వర్గాల కోసం ఆయన పోరాటం మరువలేనిది. అని ఆయన ఆశయాలను స్మరించుకుంటూ, ఆయన సిద్ధాంతాలను ఆచరిస్తూ ముందుకు సాగడమే మనం ఆయనకు అర్పించగలిగే నిజమైన నివాళి. కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏం ఓ సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ కుతుబుద్దీన్,రమేష్ సుజాత, డీపీఓ రవీందర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ జ్యోతి,సాగర్ రావు హెల్త్ ఎడుకేటర్ భూమేశ్వర్,హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ రాజేశం ఏ, శ్రీధర్, రాంకుమార్, సూపర్వైజర్లు మురళీధర్, శ్యామ్,వంశీ,శ్రీనివాస్,అజర్,శరత్, లవకుమార్, హరీష్ జ్యోతి ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటు కోసం తిప్పలు - తప్పని దండాలు

**సూర్య వేల్పూర్**

గ్రామపంచాయతీ ఎన్నికల కోసం సర్పంచ్ పదవికి నామినేషన్ వేసిన అభ్యర్థులు ఉపసంహరణ గడువు ముగియకముందే ఓటర్లను ఆకట్టుకోవడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. ఇంటింటికి వెళ్లి దండాలు పెట్టి ఓట్లు తమకే వేయాలని కుటుంబ సభ్యులతో సహా వెళ్లి ఓటర్ను ఆకర్షించడానికి ప్రయత్నం చేస్తున్నారు. అయితే కొన్ని గ్రామాలలో ఉపసం హరణ కోసం బుజ్జగింపులు కొనసాగగా మరో పక్క ఓటు కోసం దండాలు పెట్టక తప్పడం లేదు. ఓట్ల కోసం ఒక్కో సంఘానికి లక్ష నుండి 5 లక్షల వరకు ఇస్తామని తనను గెలిపించినట్లయితే సంఘానికి వసతులు ఏర్పాటు చేస్తామని చెప్పుతూ విందులు ఇస్తున్నారు. గ్రామాల్లోని ఓసి రిజర్వేషన్ వచ్చిన స్థానంలో డబ్బుతోనే సర్పంచ్ పదవిని దక్కించుకున్నారు. రిజర్వేషన్లు బిసి ఎస్సి ఇలాంటి రిజర్వేషన్లు వచ్చిన వద్ద తమ ఆధిపత్యాన్ని నెరవేర్చుకోవడానికి ఓటర్లను ప్రసన్న చేసుకోవడానికి ఇప్పటినుంచి ప్రచారం ప్రారంభించారు. ఇదే అతను ఒక భావించిన కుల సంఘాలు సంఘ భవనాలకు లేదా తమ వార్డుకి అభివృద్ధి పనులు చేసి ఇవ్వాలని బాండ్




పేపర్ రాసి ఇవ్వాలని సర్పంచ్ అభ్యర్థికి షరతులు విధిస్తున్నారు. గ్రామంలోని ఎక్కువ ఓట్లు ఏ కులానికి ఉన్నాయో చూసుకుంటూ తమకు అనుకూలంగా ఉన్న వ్యక్తులను తమ వైపు మళ్లించుకోవడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. మహిళా సంఘాలను తమ వైపు తిప్పుకోవడానికి వారికి డబ్బులు ఇవ్వడానికి మధ్యవర్తిత్వం నిర్వహిస్తున్నారు. అలాగే యువత ఓటు వేయాలంటే వారికి కావలసిన అన్ని రకాల వసతులను కల్పిస్తామని హామీలు ఇస్తున్నారు. కొన్ని గ్రామాలలో గ్రంథాలయం ఏర్పాటు చేస్తామని మందిరాలకు విరాళాలు అందిస్తామని తమ దైన శైలిలో ఓట్ల కొరకు ప్రయత్నాలు చేస్తున్నారు. సర్పంచ్ పదవికి నామినేషన్ వేసిన వ్యక్తి తమ ప్యానల్ గెలిపించుకోవడానికి కుల సంఘాలను తమ వైపు లాక్కోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. కొంతమంది వార్డు మెంబర్లు గెలుపు కోసం ప్రయత్నాలు చేస్తూ ఉపసర్పంచ్ పదవిని తనకు ఇచ్చినట్లయితే సర్పంచ్ కు తన కులం ఓట్లు మొత్తం వేయిస్తానని డిమాండ్ పెడుతున్నారు. ఉపసర్పంచ్ పదవి కోసం ప్రయత్నాలు సాగిస్తున్న వ్యక్తులు పదవిపై ఆసక్తి లేకపోయినా చెక్ పవర్ ఉండడంతో గ్రామాలను శాసించవచ్చని అభిప్రాయపడుతున్నారు సర్పంచ్ పదవిలో పోటీ ఉన్న వ్యక్తులు ఐదు లక్షల నుండి పది లక్షల వరకు ఇస్తామని నామినేషన్ ఉపసంహరణ చేసుకోవాల్సిందిగా తెలుపగా కొంతమంది ఉపసంహరణకు మొగ్గు చూపినట్లు సమాచారం. గ్రామ పాలన కోసం వార్డు మెంబర్లకు పోటీ చేస్తున్న వ్యక్తులు కూడా తమ తమ వార్డులలో పోటీగ ఉన్న వ్యక్తులను విరమించడానికి డబ్బు ఆశ చూపుతున్నట్లు సమాచారం. ఏది ఏమైనా ప్రస్తుత రాజకీయాలు డబ్బుతో ముడిపడి ఉన్నదనేది వీటన్నిటిని చూస్తే అర్థమవుతుంది.

# సాయి ఈశ్వర చారికి ఘన నివాళులు

**సూర్య సిరిసిల్ల టౌన్**

బీసీ రిజర్వేషన్ల సాధనకై పెట్రోల్ పోసుకొని అమరుడైన సాయి ఈశ్వర చారికి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా కమిటీ ఘన నివాళులు అర్పించింది. రిజర్వేషన్ల అమలులో జరుగుచున్న జాప్యానికి నిరసిస్తూ,ఆత్మాహుతికి పాల్పడడం బాధాకరమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు స్థానిక ఎన్నికల్లో,విద్య,ఉపాధి, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని పలు మార్లు హామీలు ఇచ్చి,ఇచ్చిన హామీ నెరవేర్చడంలో జరుగుచున్న జాప్యాన్ని నిరసిస్తూ రంగారెడ్డి జిల్లాకు చెందిన సాయి ఈశ్వర చారి గురువారం రోజున హైదరాబాద్ లోని క్యూ న్యూస్ ఆఫీస్ ముందు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య యత్నానికి పాల్పడడంతో, హుటాహుటీనా మహాత్మా గాంధి ఆసుపత్రిలో



చికిత్సకై చేర్పించగా, పరిస్థితి విషమించి శుక్రవారం రోజున తుది శ్వాస విడిచారు. శనివారం రోజున సిరిసిల్ల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్ వద్ద సాయి ఈశ్వర చారి చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు చందనగిరి గోపాల్ మాట్లాడుతూ...విశ్వబ్రాహ్మణ ముద్దుబిడ్డ బీసీ బిడ్డ సాయి ఈశ్వర చారి త్యాగం తెలంగాణ బీసీ సమాజం ఎన్నటికీ మరిచిపోదని,బీసీ రిజర్వేషన్ల బిల్లు అమల్లో జరిగిన జాప్యానికి బెంగతో పెట్రోల్ పోసుకొని అమరుడైన సాయి ఈశ్వర చారి కుటుంబానికి తగిన నష్ట పరిహారం ఇవ్వాలని,వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని కోరారు. సాయి ఈశ్వర చారి లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్రం బిల్లును ఆమోదించా లని డిమాండ్ చేశారు. నివాళులు అర్పించిన వారిలో జిల్లా ఉపాధ్యక్షుడు తుమ్మనపల్లి రమేష్,సిరిసిల్ల మండల అధ్యక్షుడు ఏనుగుల రవి, ఎడిపోయిన కార్యదర్శి లచ్చన్న, కార్పెంటర్ అసోసియేషన్ అధ్యక్షుడు కిషన్, ఆంజనేయులు,జిల్లా మాజీ అధ్యక్షుడు రవీందర్, తమ్మనపల్లి రామచంద్రం,చంద్రమౌళి,జలంధర్, కళ్యాణ్ తదితరులు ఉన్నారు

## మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆవిష్కరణ

**సూర్య - పెద్దపల్లి రూరల్**




మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో దేశ రక్షణ మంత్రిత్వ శాఖ ముఖ్య సైంటిఫిక్ అడ్వైజర్ డాక్టర్ జి సతీష్ రెడ్డి , రీసెర్చ్ హైట్స్ ఫౌండేషన్ సీఈవో నాగేందర్ అనుబంధముతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆవిష్కరణ చేశారు .ముఖ్యఅతిథిగా విచ్చేసిన దేశ రక్షణ మంత్రిత్వ శాఖ ముఖ్య సైంటిఫిక్ అడ్వైజర్ డాక్టర్ జి సతీష్ రెడ్డి ఈ సెంటర్ ద్వారా ఇండస్ట్రీ అకాడమిక్ రీసెర్చ్ ప్రభుత్వాన్ని అనుసంధానం చేస్తూ విద్యార్థులకు ఎప్పటికప్పుడు ఎమర్జింగ్ టెక్నాలజీ పై శిక్షణను ఇచ్చి ఉద్యోగం కల్పించే దిశగా కోర్సులు నిర్వహిస్తారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తొడుపూనూరి శ్రీనివాస్ తెలిపారు. కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ ఎడవల్లి నవత గారు మాట్లాడుతూ దశాబ్ద కాలంగా తమ కళాశాలలో ఎప్పటికప్పుడు విద్యార్థులకు చదువుతోపాటు కమ్యూనికేషన్స్ స్కిల్స్ టెక్నికల్ స్కిల్స్ నేర్పిస్తూ ప్రతి సంవత్సరం కూడాక్యాంపస్ ప్లేస్మెంట్స్ నిర్వహిస్తూ ఎక్కువ మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకౌంట్స్ ఆఫీసర్ పవన్ కుమార్ విభాధిపతులు చంద్రగిరి వంశీరాజ్ డాక్టర్ వూట్ల శ్రీధర్ ,బూర్ల సంతోష్ , ఏ శశికాంత్శ్రీధర్, జయంత్ రెడ్డి రమేష్, రమ్య , సవిత తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సిద్ధాంతాలకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉండాలి

**సూర్య, వేములవాడ**

భారత స్వాతంత్ర్య సమరయోధుడు,రాజ్యాంగ నిర్మాత,భారత రత్న దళిత,బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత డాక్టర్ బిఅర్ అంబేద్కర్ 135వ వర్ధంతినిశనివారం బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి బీసీ సాధికారిత సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్, బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ అధ్యక్షులు పోలాస నరేందర్ నివాళులు అర్పించారు.

## బిఎంఎస్ కేంద్ర కమిటీ కార్యదర్శిగా ఈముల సత్యనారాయణ నియామకం

**సూర్య, సెంటినరీ కాలనీ :**



సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) ఆధ్వర్యంలో సెంటినరీ కాలనీలోని బిఎంఎస్ కార్యాలయం నందు కేంద్ర కమిటీ కార్యదర్శి గా ఈముల సత్యనారాయణ ను నియమించారు. బిఎంఎస్ జనరల్ సెక్రటరీ వై.సారంగపాణి వారికి నియామక పత్రం అందజేశారు. అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కందుల మహేష్, ఓసీపీ-2 కార్యదర్శి మఠ్రి సంతోష్, ఫిట్ కమిటీ సభ్యులు తిరుపతి, సంతోష్, వెంకటేష్, రమేష్, సురేష్, మహేష్, లక్ష్మణ్, హరీష్, కాంటాక్ట్ మజ్దూర్ సంఘ్ బ్రాంచ్ కార్యదర్శి వంశీ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

**-కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబొద్దిన్ పాషా.**

**సూర్య మెట్‌పల్లి**



భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మహమ్మద్ ఖుతుబొద్దిన్ పాషా అన్నారు. శనివారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమీపంలో గల అంబేద్కర్ పార్కులో అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం పాషా మాట్లాడుతూ. ప్రపంచంలోనే భారతదేశంలో అతిపెద్ద రాజ్యాంగం అమలు అవుతుందని అన్నారు. ఇది ప్రతి భారతీయుడు గర్వించ దగ్గ విషయమని అన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుంచి దేశ పాలన సుభిక్షంగా జరుగుతుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన హక్కులు కల్పించబడ్డాయి అన్నారు. ప్రతీ ఒక్కరూ రాజ్యాంగాన్ని అనుసరిస్తూ రాజ్యాంగం సక్రమంగా అమలు అయ్యే విధంగా సహకరించాలని కోరారు.

## మండలంలోనే మన గ్రామ పంచాయతీని మొదటి స్థానంలో ఉంచుతా


**సూర్య మేడిపల్లి**



మొదటి విడత ఎన్నికలలో భాగంగా మండలంలోని కొండాపూర్ గ్రామంలో పిట్టల అపర్ణ బ్యాట్ గుర్తుతో సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచింది. ఆమె గత కొంతకాలంగా సమాజసేవలో ఉండి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అవసరాలు, కష్టాలు తెలిసిన వ్యక్తిగా గ్రామప్రజలకు తెలుసు. తనకు సర్పంచ్ అభ్యర్థిగా కేటాయించిన బ్యాట్ గుర్తుపై ఈనెల 11న జరిగే ఎన్నికలలో ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరుతూ ప్రజల నీరాజనాలు పొందుతుంది. ప్రజల ఆశీర్వాదంతో సర్పంచ్ గా గెలుపొందితే అవినీతి రహిత పరిపాలనను అందిస్తానని, గ్రామంలోని ప్రతి కులం నుండి ఇద్దరు పెద్ద మనుషుల తో కమిటీ వేసి గ్రామపంచాయతీకి అనుబంధంగా తీసుకొని వారి అమూల్యమైన సలహాలు స్వీకరిస్తానని వాగ్దానాలు చేస్తూ ముందుకు సాగడంతో గ్రామంలోని మహిళలు, యువకులు, మేధావులు ఓటు వేయడానికి సుముఖంగా ఉన్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం ద్వారా గ్రామ పంచాయితీకి మంజూరైన ప్రతి పైసా ఖర్చు వివరాలను గ్రామపంచాయతీ నోటీస్ బోర్డులో ఎప్పటికప్పుడు పెడుతూ ప్రజలకు తెలియజేస్తానని తెలుపుతూ ఓట్లను అభ్యర్థిస్తూ గ్రామ ప్రజల నీరాజనాలు పొందుతున్నట్లు తెలుస్తుంది.

## సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్, పెన్షనర్స్ అసోసియేషన్, టీ బిసీ జేఏ సి జగిత్యాల జిల్లా శాఖ ల ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజెన్స్, పెన్షన ర్స్, టీ బిసీ జేఏ సీ ప్రతినిధులు గౌరి శెట్టి విశ్వనాతం, ప్రకాష్ రావు, హన్మంత్ రెడ్డి, అశోక్ రావు,మానాల కిషన్,ఎం. డి. యాకుబ్, కట్ట గంగా దర్, శ్రీమంజరి, జలజ, లక్ష్మి,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యాలయ నిర్వాహకులకు కళాశ్రీ అధినేత సన్మానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



అందరి ఆరోగ్యమే మా ఆరోగ్యం అని ఆరోగ్యాలయ నిర్వాహకులు మ్యానపురి గోపి అన్నారు. జగిత్యాల పట్టణంలో స్థానిక అభయాంజనేయ దేవాలయ ఎదురు సందిలో ఏర్పాటు చేసిన ఆరోగ్యాలయంలో సహజ సిద్ధమైన ఆర్గానిక్ కూరగాయల జ్యూస్ లు, తృణ ధాన్యాల టిఫిన్స్ తక్కువ ధరలో తయారుచేసి అందజేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న నిర్వాహకుడు గోపి దంపతులను కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజు శనివారం అభినందించి సత్కరించటం జరిగింది. ప్రతి రోజు ఉదయం 7 గంటల నుండి ఈ సేవలు కలవని వారు తెలిపారు.